TIMES OF VARTHA (02-08-24]MAA_times of varha main (13-2).qxd 8/2/2024 5:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 02 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 09 | పేజీలు 08 | వెల : 6/-


## సీఎం క్షమాపణ చెప్పాల్సిందే!

- స్పీకర్ వద్ద పోడియం ఎదుట బైఠాయించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నినాదాలు
- సీఎం చాంబర్ వద్ద కూడా బైఠాయింపు
- మోసుకుంటూ బయటకు తెచ్చిన మార్షల్స్
- అరెస్టు... తెలంగాణ భవన్‌కు తరలింపు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనలతో రెండో రోజూ అసెంబ్లీ హోరెత్తింది. గురువారం ఉదయం కేటీఆర్, హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు నల్ల బ్యాడ్జీలు ధరించి సభలోకి వచ్చారు. సభ ప్రారంభం కాగానే స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేశారు. ముగ్గురు మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి సభ జరుగుతున్నంత సేపు శాసన సభా కార్యదర్శి టేబుల్ ఎదుట నిల్చొని నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి... సీఎం డౌన్ డౌన్... సీఎం అహంకారపూరిత వైఖరి నశించాలి.. అంటూ నినదించారు. ఈ అరుపులు, కేకల మధ్యనే 'స్కిల్ యూనివర్సిటీ బిల్లు'ను మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు. బిల్లు సారాంశాన్ని మంత్రి వివరిస్తుండగా.. వివరణ అక్కర్లేదంటూ హరీశ్‌రావు, కేటీఆర్ లేచి నిలబడి, నినాదాలు చేశారు. దీంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ జోక్యం చేసుకొని.. 'సభ నడవాలని లేదా...? సభా మర్యాదను కాపాడాలని లేదా...?'అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ సభ్యులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తు కోసం స్కిల్ వర్సిటీ బిల్లు పెడితే స్వాగతించకుండా నిరసనలేంటి? అని ఆక్షేపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వారు నిబంధనలకు విరుద్ధంగా సభలో నినాదాలు చేయడం తగదని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మంచి పద్ధతి కాదని అన్నారు. దీంతో బీజేపీ, కాంగ్రెసను ఉద్దేశించి.. బడే భాయ్, చోటా భాయ్ ఏక్ హోగయా అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినదించారు. ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ ఇది పూర్తిగా కౌరవ సభగా మారిందని, అంతిమంగా పాండవులదే విజయమని అన్నారు. స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు తమ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు.

### సీఎం చాంబర్ వద్ద బైఠాయింపు

సభలో నిరసన తర్వాత కేటీఆర్ ఆధ్వర్యంలో హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పద్మారావు, పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్‌జాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎం చాంబర్ వద్ద బైఠాయించారు. దీంతో మార్షల్స్.. వారందన్నీ మోసుకుంటూ వెలుపలకు తీసుకురాగా.. పోలీసులు అరెస్టు చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎంగా రేవంత్ అన్‌ఫిట్ అని విమర్శించారు. కాగా, సీఎం చాంబర్ ఎదుట నిరసన వీడియో బయటకు రావడంపై సీరియస్ అయిన స్పీకర్.. సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించినట్లు సమాచారం.

### కాంగ్రెస్‌ది రాక్షసానందం

అసెంబ్లీలో అమానవీయ ఘటన

ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి మండిపాటు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తాము సభలో నాలుగున్నర గంటలు నిలబడితే సీఎం, అధికారపక్ష సభ్యులు రాక్షసానందం పొందారని, తమ ఇంటి ఆడబిడ్డలకు అలా జరిగితే అలాగే ప్రవర్తిస్తారా? అని మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల సమాజం విపక్ష చూపుతున్నదనే వాదనకు రెండు రోజులుగా అసెంబ్లీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు బలాన్ని చేకూర్చాయని వారు ధ్వజమెత్తారు. ఇందిరమ్మ పాలన, సోనియాగాంధీ నాయకత్వం అంటే ఇదేనా? అని ప్రశ్నించారు.

## 150 కోట్లతో స్కిల్ వర్సిటీ

- న్యూయార్క్‌ను మించేలా ముచ్చర్లను నిర్మిస్తాం..
- హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తర్వాత 4వ సిటీ
- భూములిచ్చిన వారికి అండగా ఉంటాం
- శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముచ్చర్లలో న్యూయార్క్‌ను మించిన మహానగరాన్ని నిర్మిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నిజాం నవాబు హైదరాబాద్‌ను, బ్రిటిషవాళ్లు సికింద్రాబాద్‌ను, చంద్రబాబు, వైఎసలు సైబరాబాద్‌ను నిర్మించగా.. నాలుగో నగరాన్ని తాము ముచ్చర్లలో నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగురోడ్డు నిర్మాణం వల్ల శివారు ప్రాంతాల్లో ఎకరా రూ.100 కోట్ల వరకు ధరలు పెరిగాయని రేవంత్ చెప్పారు. ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేయనున్న అధునాతన మహానగరంతో చుట్టుపక్కల ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయన్నారు. వేలాది ఎకరాల భూముల్లో న్యూయార్క్, సింగపూర్, దుబాయ్‌లకు మించిన మహానగరాన్ని నిర్మిస్తామని తెలిపారు. కాలుష్యరహిత పరిశ్రమలతో పాటు విద్య, ఆరోగ్యం, పర్యాటక హబ్‌లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 'కొందరు వెటకారంగా మాట్లాడుతున్నారు. ఈ వేదిక ద్వారా ఒకటే చెబుతున్నా.. ఇక్కడకు రూ.వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి న్యూయార్క్ కంటే అధునాతన నగరాన్ని కచ్చితంగా నిర్మిస్తాం' అని రేవంత్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా 57 ఎకరాల్లో రూ.150 కోట్లతో స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ముచ్చర్ల-బేగరి కంచె ప్రాంతం రూపురేఖలన్నీ మారిపోతాయని చెప్పారు. ఈ ప్రాంతానికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మెట్రోలైన్ అనుసంధానం చేస్తామని, అలాగే ఔటర్ రింగురోడ్డుకు నేరుగా వెళ్లేందుకు 200 అడుగుల రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రకటించారు. ఈ భూసేకరణ బాధ్యతను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. ముచ్చర్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో భూములు ఇచ్చిన రైతులందరికీ అండగా ఉంటామని, వారిని అన్ని విధాలా ఆదుకునే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఈ యూనివర్సిటీలో నైపుణ్య శిక్షణ ఇప్పించి, వారికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు ముందుగా ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు మంత్రివర్గ ఆమోదం తీసుకుని, అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇళ్లకు కూడా వెళ్లకుండా సరాసరి ఇక్కడకే వచ్చామని రేవంత్ తెలిపారు. యూనివర్సిటీ నుంచి ఏటా వేలాది మందికి శిక్షణ ఇచ్చి రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు అందిస్తామని వెల్లడించారు. అలాగే ఈ ప్రాంతానికి ఆనుకుని ఉన్న రిజర్వుడు ఫారెస్టను అభివృద్ధి చేసి నైట్ సఫారీ ఏర్పాటు చేస్తామని, పర్యాటకులను ఆకర్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

### వర్సిటీలో అడ్మిషన్ వస్తే జాబ్ గ్యారెంటీ!

తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగ సమస్య ఒక కారణమని, లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యమంలో ముందు నడిచారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. ఏటా లక్ష మంది ఇంజనీర్లు బయటకు వస్తున్నారని.. నైపుణ్యాలు లేకపోవడంతో వారికి ఉద్యోగావకాశాలు దక్కడం లేదని చెప్పారు. స్కిల్ వర్సిటీ నిరుద్యోగులకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తుందన్నారు. అనేక మంది పారిశ్రామికవేత్తలు, అధికారులు దీనికి సహకరిస్తున్నారని చెప్పారు. ప్రజాప్రభుత్వం గొప్ప ఆశయంతో, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో

మిగతా 8లో..

## ఎస్సీ వర్గీకరణకు సుప్రీం పచ్చజెండా

ఉప కులాల జయకేతనం

అత్యున్నత న్యాయస్థానం చారిత్రక తీర్పు

6:1 మెజార్టీతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు

వర్గీకరణ ఆర్టికల్ 14, 341(2) ఉల్లంఘన కాబోదు: సీజేఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ :** ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. వర్గీకరణ జరిపి షెడ్యూల్డ్ కులాల్లో సామాజికంగా, ఆర్థికంగా మరింత వెనుకబడి ఉన్న కులాలకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగపరమైన అధికారం ఉందని సుప్రీం కోర్టు పేర్కొన్నది. ఈ మేరకు గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 6:1 మెజార్టీతో తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని అధికరణ 341 ప్రకారం ఎస్సీలు సజాతీయులు కాబట్టి వర్గీకరణ చేయడానికి వీలు లేదంటూ 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం' కేసులో 2004లో సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును రాజ్యాంగ ధర్మాసనం ఈ సందర్భంగా కొట్టివేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా, జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 565 పేజీల సుదీర్ఘ తీర్పును వెలువరించింది. అయితే, ధర్మాసనంలోనే భాగమైన జస్టిస్ బేలా ఎం త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. రిజర్వేషన్లకు సంబంధించి చట్టాలు చేయడానికి, కులాలు, తెగల వర్గీకరణ, విభజన చేయడానికి రాష్ట్రాలకు చట్టబద్ధమైన అధికారం లేదని ఆమె పేర్కొన్నారు.

### వర్గీకరణ రాజ్యాంగ ఉల్లంఘన కాదు

కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం.. షెడ్యూల్డ్ కులాల్లో వర్గీకరణ చేపట్టవచ్చా? 2004 నాటి సుప్రీం తీర్పు సరైనదా? అనే అంశాలను ముఖ్యంగా పరిశీలించి తీర్పునిచ్చింది. చారిత్రక ఆధారాల ప్రకారం అన్ని షెడ్యూల్డ్ కులాలు సజాతీయ తరగతికి చెందినవి కావని ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మిశ్రా అభిప్రాయపడ్డారు. ఎస్సీ కులాల వర్గీకరణ రాజ్యాంగంలోని 14, 341(2) అధికరణల ఉల్లంఘన కిందకు రాబోదని పేర్కొన్నారు. ఎస్సీల్లోని ఏదైనా కులానికి ప్రత్యేక ప్రయోజనాలు, ప్రాధాన్యం కల్పిస్తే మాత్రమే 341(2)ను ఉల్లంఘించినట్టు అవుతుందని తెలిపారు. వర్గీకరణ జరపకుండా రాష్ట్రాలను నియంత్రించేలా 15, 16వ అధికరణలు అడ్డుకోవడం లేదని చెప్పారు. రిజర్వేషన్లపై మండల్ తీర్పును ప్రస్తావిస్తూ.. ఓబీసీ కులాలకు మాత్రమే పరిమితం కాదని పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆరాధ్య దైవంగా మందకృష్ణ మాదిగ

- నాడు ప్రజల హక్కుల కోసం పోరాడిన పీపుల్స్ వార్ నాయకుడు మందకృష్ణ
- మాదిగ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం అలుపెరుగని 30 సంవత్సరాల పోరాటం
- వర్గీకరణ పోరాటంలో ఎన్నో సమస్యలను ధైర్యంతో ఎదుర్కొన్న మందకృష్ణ మాదిగ
- నాటి మాదిగల ఆత్మ గౌరవ పోరాటానికి కేంద్రబిందువైన భవనగిరి ఇండియా మిషన్ పాఠశాల
- నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయవ్యూహం..

టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేకత ప్రతినిధి: ఖాజాభాయి

వరంగల్ జిల్లా హంటర్ రోడ్, శాయం పేట గ్రామంలో 1965లో సామాన్య దళిత కుటుంబంలో మంద కృష్ణమాదిగ జన్మించారు. 1994 దశకంలో తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ వార్ ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచిన విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడి ఉన్న మాదిగ కులం అన్ని రంగాలలో సమానమైన అవకాశాలు కావాలంటూ ఉద్యమ స్ఫూర్తి కలిగిన నాయకులు మాదిగ సమాజంలో ఉద్యమ స్ఫూర్తి కల్పించేందుకు ప్రకాశం జిల్లా ఉరుమూడి గ్రామం నుండి మాదిగ దండోరా పేరిట మాదిగ రిజర్వేషన్ పోరాట సమితినీ 1994 జూలై 7న మందకృష్ణ మాదిగ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా, వామపక్షాల ఉద్యమాలతో సంబంధం ఉన్న పానుగంటి కృపాకర్ రాష్ట్ర కో కన్వీనర్ గా వివరిస్తూ ఉద్యమాన్ని నాంది పలికారు. అప్పట్లో కొద్ది మంది మాదిగ యువకులలో ఉద్యమ స్ఫూర్తి కల్పించి మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని శ్రీకారం చుట్టారు. సహజంగా మేధావి, పోరాటపటిమ, తమ వర్గాల యువకులకు ఆకర్షించేటటువంటి ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ గురించి వివరిస్తూ ఉద్యమాన్ని ప్రజల్లో తీసుకెళ్తూ రాజకీయ పార్టీలలో ఆలోచింపజేసే విధంగా తన సైనాన్ని ప్రారంభించాడు. అయితే 1952లో జరిగిన ఎన్నికల నాటి నుండి జాతీయ కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా దళిత వర్గాలు వెన్నుదన్నుగా ఉండేవారఎన్న నగ్న సత్యం తెలిసింది. అయితే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా స్థాపించబడ్డ తెలుగుదేశం పార్టీకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. తమ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో బలమైన పునాదులు వేసుకొని కొనసాగించాలంటే దళితుల మద్దతు అవసరమని గ్రహించిన చంద్రబాబు నాయుడు 1998లో మాదిగల సంక్షేమం, వారికి విద్యాసంస్థలలో సీట్ల రిజర్వేషన్లు దళిత వర్గాలలో వర్గ పోరాటం సృష్టించేందుకు ఎస్సి ఏ,బి,సి,డి గ్రూపులుగా విభజించడానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆంధ్ర ప్రదేశ్ నాయకుడైన మందకృష్ణ మాదిగను రంగాల్లో దింపిన విషయం అప్పట్లో రాజకీయ వర్గాల్లో చర్చకు నాంది పలికింది. అదేవిధంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏ,బి,సి,డి గ్రూపులను వర్గీకరించి ఏ గ్రూపులో 12 కులాలు, ఈ గ్రూపులో ఆరు కులాలు, డి గ్రూపులో నాలుగు కులాలను చేర్పుతూ నిర్ణయం తీసుకోవడంతో మాల కులస్తులలో గతంలో వారికి 15% రిజర్వేషన్ల బదులు ఆరు శాతం మాత్రమే పరిమితం రావడంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మాలలకు తీవ్ర అగ్రహానికి గురి చేయడం జరిగిన విషయం తెలిసిందే. అప్పట్లో మాలల జాతి ఉద్యమ నాయకుడు విగ్నేశ్వర రావు తీవ్రంగా విగ్రహ వ్యతిరేకించారు. అప్పటి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా మాల మహానాడు సుప్రీంకోర్టులో అప్పులు చేసిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం 2001లో జరిగిన జనగణన ప్రకారం ప్రధానమైన రెండు ఎస్సీ సామాజిక వర్గాలు తీవ్రమైన నిచవేతను గురి కావడమే గాక భారత రాజ్యాంగంలో వారికి చెందాల్సిన సామాజిక న్యాయం కల్పించాలంటే, విద్య ఉద్యోగం అధికారం అవసరమని భావించి రాజ్యాంగ నిర్ణయం వారికి ఈ అవకాశాన్ని కల్పించారు. ఈ అవకాశాన్ని ఎస్సీ సామాజిక వర్గం కి కల్పించాలంటే

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
02-08-2024


## ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాట ఫలితానికి సుప్రీంకోర్టు చరిత్రత్మక తీర్పునిచ్చింది

### ఎందరో మాదిగ అమరుల త్యాగఫలం ఎస్సీ వర్గీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్ట బద్ధమే అని భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో 30 ఏళ్లగా ఉద్యమాల,పోరాట ఫలితంగా నేడు ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు వివిధ పార్టీల చెందిన మాదిగ జాతి బిడ్డలు పాల్గొనడం జరిగింది.

## తుమ్మల నరసయ్య సేవలు మరువలేనివి

### ఘనంగా.కీ.శే తుమ్మల నర్సయ్య గారి ప్రథమ వర్ధంతి

### ఘనంగా నివాళులర్పించిన.తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు సతీమణి మాజీ ఎంపీపీ తుమ్మల పద్మవతి. కొడుకులు తుమ్మల శ్రీనివాస్ లక్ష్మి. తుమ్మల శ్రీధర్ అపర్ణ. కూతుర్లు అల్లుళ్ళు మనవాళ్లు మనవరాలు.

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నరసయ్య గూడెం కీర్తిశేషులు తుమ్మల నరసయ్యగారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తుమ్మల నరసయ్య సేవా సమితి అరూర్ సభ్యులు వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆత్మ శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటూ తుమ్మల నరసయ్య సేవాసమితి అరుర్ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్క గ్రామం నుంచి వచ్చిన ప్రజలు కార్యకర్తలు మరియు మండల పార్టీ నాయ కులు జిల్లా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు గ్రామాల వచ్చిన గ్రామ పెద్దలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు.

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామం అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి కృష్ణవేణి హాజరై ఈ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం ఈ విషయాన్ని పురస్కరించుకొని తల్లిపాల గురించి వాటి వలన తల్లి బిడ్డకు కలిగే లాభాల గురించి తల్లులందరికీ అవగాహన కల్పించారు బిడ్డ పుట్టగానే ముర్రు పాలు వీలైనంత తొందరగా ఇవ్వాలని అంటే గంటలోపు బిడ్డకు ఇవ్వాలని మరియు వ్యాధి నిరోధక టీకా ఉంటుంది కోల స్టాం ఉంటుంది. ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదు తల్లిపాలల్లో అన్ని రకాల పోషక విలువలు అందుతాయి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలి ఆరు నెలల నుండి అనుబంధ ఆహారం మొదలుపెట్టి తల్లిపాలు రెండు సంవత్సరాలు కొనసాగించాలి. 1 నుండి 7 వరకు గృహ సందర్శనాలు ఆస్పటల్ సందర్శనాలు చేయాలి ప్రాజెక్టు అధికారి శ్రీమతి మాగంటి శైలజ సెక్టార్ సూపర్వైజర్ జి ధనమ్మ హెల్త్ అసిస్టెంట్ అంగన్వాడి టీచర్ హెల్పర్ ఆశ తల్లులు పాల్గొన్నారు.

## కౌమార దశ గురించి విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వుమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ (వర్డ్) ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హన్సా గ్రామంలోని ఉన్నత పాఠశాలలలో 8,9,10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు కౌమార దశలో వచ్చే శారీరక, మానసిక, సామాజిక మార్పుల గురించి అవగాహన కల్పించారు. గురువారం చేపట్టిన కార్యక్రమంలో బాలురకు వర్డ్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటి కో ఆర్డినేటర్ కూర చంద్రశేఖర్, బాలికలకు రజిత లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత గురించి, గృహహింస చట్టం గూరించి మహోతలపై జరిగే హింస గూరించి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ గురించి,చట్టాలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధా నోపాధ్యయురాలు మంజూష,హున్సా మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయలు రమ, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, వర్డ్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటి కో ఆర్డినేటర్లు సమత పాల్గొన్నారు.

# బాలుర పాఠశాల భవనాల ఆకస్మిక తనిఖీ

### మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

### ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

### రామాయంపేట మున్సిపాలిటీలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం రామాయంపేట జిల్లా పరిషత్ పరిషత్ బాలుర వసతిగృహా మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు అన్నారు మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మెదక్ జిల్లా రామాయంపేట మండలం లో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా పరిశీలించారు వసతి గృహంలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాయంపేట జిల్లా పరిషత్ బాలుర వసతి గృహాన్ని, ఇతర ప్రభుత్వ భవనాలను సందర్శించడం జరిగిందని శిథిలావస్థలో ఉన్న భవనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు భాగంగా సంబంధిత ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి మరమ్మత్తులు చేయించి ఉపయోగం లోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు.పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అదరపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ,రామాయంపేట తాసిల్దార్ రజని, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తల్లి పాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక అన్నారు. బోధన్ పట్టణంలోని 25వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ. మహిళ ప్రసవం అయిన గంటలోనే వచ్చే ముర్రుపాలను శిశువులకు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. ప్రతీ తల్లి శిశువు పుట్టిన ఆరు నెలల వరకు తప్పనిసరిగా పాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బిడ్డలకు పాలు ఇచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింత, మహిళలు, పిల్లలు వారి తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు విక్టోరియా రాణి, రత్న, లక్ష్మి, సరోజ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు తాగునీటి ట్యాంక్ అందజేత...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని అందాపూర్ గ్రామంలో గల జడ్పిహై స్కూల్ కు గురువారం ఐలవ్ మై విలేజ్ ఫౌండర్ పి.నాగేందర్ 20వేల రూపాయల విలువ చేసే 15వందల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను అందజేశారు.ఐలవ్ మై విలేజ్ కో-ఆర్డినేటర్స్ ఎస్.ప్రభావతి,కాంత, మంజుల,బోధన్ విద్యా అధికారి నాగనాథ్ ఆధ్వర్యంలో త్రాగు నీటి ట్యాంక్ ను ప్రాంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఐలవ్ మై విలేజ్ సంస్థకు విద్యార్థుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,సిఆర్పీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తు మందులకు దూరంగా ఉండాలి

### ఎస్ఐ యాదా వేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె గురువారం మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామం లో శ్రీ వేంకటేశ్వర విద్యానిలయం లో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలు మత్తు మందులకు డ్రగ్స్ లకు బానిసలవ్వద్దని ఎస్ఐ యాద వెందర్ రెడ్డి అన్నారు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ .ఐపిఎస్ ఆదేశాల మేరకుమోతే పోలీస్ స్టేషన్ పరిధిలోని లోని మామిల్లగూడెంలో,పోలీసు కళాభృందంతో అవగాహన కల్పి స్తున్నట్లు చెప్పారు.సైబర్ నేరాలపై,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పని చేస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో చదువుకునే విద్యార్థులు,యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఏటియం కార్డ్ వివరాలు,ఒ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.వేధింపులపై దయల్ 100 సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు.వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అన వసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం. ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడప వద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉ ండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుల్ రామనరసయ్య, హోంగార్డు యువరాజు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, క్రిష్ణ, చారి, నాగర్జున విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్ని తక్షణమే అమలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కాంగ్రెస్అధికారంలోకి రావడానికి చేసిన వాగ్దానాలు ఆరు గారెంటీయులైన రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి వేసిన కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ వాగ్దానం ప్రకారం వితంతు వృద్ధాప్య వికలాంగ తదితర పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని తరలి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని నిరుద్యోగ ఖాళీలపై శ్వేత ప్రకట శ్వేత పత్రం ప్రకటించి జాబ్ కాలనీ విడుదల చేయాలని కౌలు రైతులందరికీ రైతు భరోసా అందించాలని కవులు రైతులకు నిర్దిష్ట గుర్తింపు కార్డులు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని, రైతాంగని ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని వాయిదాల పద్ధతిలో కాకుండా వెంటనే ఇవ్వాలని 9 నెలలు పూర్తయిన ప్రభుత్వం ఇంకా పాత ప్రభుత్వాలపై నెపం మోపుతూ సంక్షేమ పథకాలను అమలు చేయటం లేదని తక్షణమే చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కేకే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చింతకాని మండల కేంద్రంలో చింతకాని నాగులంచ సీతంపేట పాతర్లపాడు రైల్వే కాలనీకి చెందిన వందలాది ప్రజలు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. లబ్ధిదారులు జాబితాను చింతకాని మండల తహసిల్దార్ కు సమర్పించారు. తక్షణమే ఈ సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరినారు. ఈ సందర్భంగా చింతకాని మండల తాసిల్దార్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రభుత్వ విధానాలు ప్రకటించిన వెంటనే మీరు సమర్పించిన లబ్ధిదారులకు న్యాయం చేస్తానని ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రకటించారు .ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ,చింతకాని మండల సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఇన్చార్జి కోలేటి నాగేశ్వరరావు , వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పార్టీ కార్యకర్తలు మురళి ,మేకల నాగరాజు, బైరు నాగ సురేష, నారపోగు నాగయ్య, నరసింగుల వెంకటేశ్వర్లు,మహిళలు లక్ష్మి,ఉష వెంకట్రావమ్మ, ధనలక్ష్మి కోలేటి వసంత ,ఆడెపు కోటేశ్వరరావు, దస్తగిరి, అమరబోయిన పుల్లారావు, వల్లభి గోవిందు, పందిరి కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలు నెరవేర్చాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, తెలంగాణా కాంగ్రెస్ పార్టీ వేంటనే నెరవేర్చాలని, మాక్లూర్ మండల బీజేపీ కిషాన్ మోర్చా ఆధ్వర్యములో, మండల తహసీల్దార్ షబ్బీర్ కు వినతిపత్రం అందించారు.కాంగ్రేస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న, ఎన్నికలలో సమయంలో ఇచ్చినహామీలు, రైతుకు 2 లక్షల రుణమాఫి, కౌలు రౌతుకు 15000 వేలు, అలాగే కేంద్రప్రభుత్వం అమలు చేసిన ఫసల్ బీమాయోజన అమలు చేయాలని, ఈ సందర్భముగా మండల కిషన్ మోర్చా తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమములో జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి ముప్పెడ గంగారెడ్డి, మాక్లూర్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు నల్లా గంగమోహన్, మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, జిల్లా బీజేపీ కార్యదర్శి గంగోని సంతోష్, ఆర్మూర్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ గంగోని వినోద్, మండల బీజేపీ కోశాధికారి, శక్తికేంద్ర ఇంచార్జ్ దేదావత్ రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-08-2024


# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

### సిపిఎం కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఈ రమేష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ గత ప్రభుత్వం పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, అదేవిధంగా నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించటం వలన ఆ ఇండ్లు పూర్తయి సంవత్సరాలు గడిచినప్పటికీ వాటిని పేదలకు ఇవ్వకపోవడంతో వాటి తలుపులు, కిటికీలు దొంగలించబడుతున్నాయని అన్నారు. అదేవిధంగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారి ఆ ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేకుండా ఉందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో అసంపూర్తిగా వందలాది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాన్ని ఆపేయడం జరిగిందని కొద్దిపాటి నిధులను విడుదల చేస్తే అవి కూడా పూర్తయి పేదలకు పంపిణీ చేయడం సులభం అవుతుందని, అందువల్ల వెంటనే అర్హాంతరంగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి పేదలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో వేలాదిమంది నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని వాటిని గత ప్రభుత్వం 58 జీవో ప్రకారం రెగ్యులరైజేషన్ కోసం అనుమతించి దరఖాస్తు పెట్టుకున్న వారికి పేదలకు మాత్రం పట్టాలు ఇవ్వలేదని, ధనవంతులకు

59 జీవో కింద అనుమతించారని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం 58 జీవో కింద దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ పట్టాలను ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రుణం మంజూరు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలను కొంతమంది అధికార పార్టీ దళారులు పేదలను అక్కడి నుంచి తొలగించి వాటిల్లో అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని, వారి పై చర్యలు తీసుకొని ఆ భూములు పేదలకు దక్కేటట్టు చూడాలని డిమాండ్ చేశారు. తప్పకుండా పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేటట్టు కృషి చేస్తానని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కటారి రాములు, నాయక్ వాడి శ్రీనివాస్, పద్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్...!

### సూదగాని నగేష్, బత్తెం రమేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూదగాని నగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని జంపాల రామనరసమ్మ, గాడిపెల్లి నిర్మల కు అనారోగ్యం కారణంగా ఇటీవల కాలంలో ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా ఆ చెక్కులను వారి నివాసాల వద్దకు వెళ్ళి వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ప్రభుత్వం నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అలాగే డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ తోనే నియోజకగవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంచి నాయకుడు ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు గంగారబోయిన శ్రీనివాస్, ఉప్పలయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు జాంగిర్, శ్రీను, వెంకన్న, చంద్రయ్య, నిరంజన్, మధు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించడం అలాగే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలమేనంటూ ప్రకటించడంపై తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. గత 30 ఏళ్ళుగా మాదిగ, మాదిగ ఉప కులాలకు వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎందరో నాయకులు ఉద్యమించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు.వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తామంతా ఆశిస్తున్నామన్నారు. ఇప్పుడు అమలులో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్ లో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రెజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దండోర ఉద్యమ సీనియర్ నేత లింబూరి లక్ష్మణ్, జేఏసీ శంకర్, ఉప్పల రామకృష్ణ, వీరపురం పోశెట్టి, బెల్లిడిగ సుధాకర్, మోచి శంకర్, కౌన్సిలర్ రాధాకృష్ణ, అద్దంకి ఉషన్, కళ్ల మహేందర్, సందీప్, మోచిలింగయ్య, పెద్దింటి సురేష్, బ్యాంక్ రాములు, నల్వాల విజయ్, సాయిలు, గజపాక సాగర్, కొండ్లపు ప్రవీణ్, లింగేష్, రవి చిన్న సుధాకర్, పిట్ట అబ్బయ్య, పిట్ట మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవ పోరాటం గెలిచింది

### సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె గురువారం మండల కేంద్రం యంఆర్పియస్ ఆధ్వర్యం లో వర్గీకరణ పై సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇవ్వడం తో ఆ తీర్పు ను తెలంగాణ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటామని ప్రకటించడం తో మండలం లోని మాదిగ లు మాదిగ ఉప కులాలకు చెందిన యువతి యువకులు బారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం యం అర్ పి ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మార పంగు రామాంజనేయ మాట్లాడుతూ సుమారు 30 ఏళ్లుగా మాదిగల ఆత్మగౌరవం కోసం అవిశ్రాంతంగా పోరాడి మాదిగల ఏ బి సి డి ల వర్గీకరణ సాధించడం కోసం సాగించిన పోరాటం అనేక అవమానాలు అపనిందలు మోసిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో శక్తి వంచన లేకుండా ఉద్యమానికి తమ వంతు మద్దతును ప్రకటించి అమరులైన మాదిగ అమరులకు ఈ గెలుపు అంకితం చేస్తూ రాబోయే తరాలకు ఎం ఆర్ పి ఎస్ ఫలాలు అందుకొని విద్యా ఉద్యోగ వైద్య రాజకీయ రంగాలలో అభివృద్ధి పదంలోకి రావాలని కోరారు అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న నా మాదిగ సోదరీ సోదరులు ఇకమీదట మనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని విదలో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకొని తెచ్చుకున్న రిజర్వేషన్ ఫలాలను సక్రమంగా ఉపయోగించుకొని భవిష్యత్ తరాలకు తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఉద్యమ సమయంలో మాదిగ రిజర్వేషన్ల అమలు కోసం జైలుకు వెళ్లిన ఉద్యమకారులు దోసపాటి ఏసు మాదిగ దోసపాటి మల్సూరు మాదిగ దోసపాటి రాములు మాదిగ దోసపాటి ఎల్లయ్య మాదిగ దోసపాటి వెంకన్న మాదిగ దోసపాటి నాగయ్య మాదిగ పల్లెల రాము మాదిగ పల్లెల లక్ష్మణ్ మాదిగ లను ఘనంగా సన్మానించారు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు జిల్లా పెల్లి లెనిన్ మాదిగ, మండల యం అర్ పి ఎస్ కన్వీనర్ బొర్రా మధుసూదన్ మాదిగ, యం జె ఎఫ్ మండల అధ్యక్షులు పల్లెల లక్ష్మణ్, విక్రమ్ మాదిగ, ఉప్పుల సైదులు మాదిగ , మండల ఉద్యోగ సంఘం నాయకులు ఒగ్గు జనార్దన్ .నకిర కంటి రామ్ డేవిడ్ , గురజాల లింగరాజు, కాంపాటి శ్రీను గురజాల యలందర్ గోవర్ధన్ , రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు ఉత్తరం రాద్దాం రండి - పోస్టర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాల సాహిత్య రజతోత్సవాలలో భాగంగా పత్తిపాక పౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ ద్వారా ఆగస్టు మొదటి వారంలో నిర్వహించబడే బడి పిల్లల సృజనాత్మక రచనా శిల్పశాల కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ కవర్ను విడుదల చేసిన సందర్భంగా 'అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి' గోడపత్రికను వర్ని మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 పాఠశాలలలో వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాల ఎన్నిక కావడం విద్యార్థుల అదృష్టమని చెప్పారు. నేటి సమాజంలో కుటుంబంలో నాయనమ్మ తాతయ్యలకు ఆదరణ కరువవుతున్న రోజులలో ఇలాంటి ఉత్తరాలు విద్యార్థులచే రాయించడం ఎంతో గొప్ప విషయమని చెప్పారు. తెలుగు ఉపాధ్యాయిని, రచయిత్రి శారద మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కనకరాజు, శ్యాం కుమార్, రేణుక, మేరీ ప్రతిమ, ఇబ్రహీం, అనసూయ, సంజయ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## పేట ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

### పేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి.విద్యాసాగర్ రెడ్డి,బి.మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న పదోన్నతులు పొందిన ఉద్యోగుల సమావేశానికి అర్హులైన ప్రతి ఒక్కరూ హాజరుకావాలని వారు కోరారు.ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలుపు సమావేశమునకు పేట టీఎస్ నిజామాబాద్ శాఖ తరపున పదోన్నతి పొందిన వ్యాయమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ తప్పకుండా తరలి రావాలని పిలుపునిచ్చారు. పీజీహెచ్ఎం,స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ( పీ డి), భాషా పండితులు, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన మొత్తం 30 వేలకు పైగా ఉపాధ్యాయులు పదోన్నతి పొందారని, రాష్ట్రవ్యాప్తంగా 1849 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు అప్గ్రేడ్ కాగా 150 పూర్వపు ఖాళీలతో మొత్తం 2029 పోస్టులు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గా పదోన్నతి పొందారన్నారు.అయితే నిజామాబాద్ జిల్లాలో మొత్తం 88 ఫిజికల్ డైరెక్టర్

పోస్టులుగా ఉన్నతీకరించబడ్డాయన్నారు.జిల్లాలో గతంలో ఖాళీగా ఉన్న 5 పోస్టలతో కలిపి పదోన్నతి కల్పించారన్నారు.జిల్లా పరిషత్ పాఠశాలలో 80 మంది,ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 87 మంది వ్యాయమా ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లుగా పదోన్నతి పొందడం వేమ ఉపాధ్యాయ సంఘం విజయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు,అధికారులకు,పదోన్నతులలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమనికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ.విద్యాసాగర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బీ.మల్లేష్ గౌడ్,కోశాధికారి ఎమ్. రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, రమేష్, గణేష్, ఈశ్వర్, అనురాధ, కవిత పాల్గొన్నారు.

## శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో ఆషాడ మాసంలో జరుపుకునే బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా శ్రీ గుర్జు మైసమ్మ తల్లి అమ్మవారికి గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు చెల్లించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

## అఖిలపక్ష ఆధ్వర్యంలో పుట్టపాక చేనేత కార్మికుల మహా దీక్ష

### చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ట్రిప్ట్ స్కీమ్ చేనేతకు చేయూత నూల్ సబ్సిడీ చేనేత

### బీమా వెంటనే అమలు చేయాలి

### చేనేత రుణాలను వెంటనే మాఫీ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఈరోజు పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికుల సమస్యలపై అఖిలపక్ష ఆధ్వర్యంలో మహా ధర్నాను నిర్వహించడం జరిగింది. అందుకు కారణం గత ప్రభుత్వము కొనసాగించిన పథకాలను చేనేత భీమా చేనేత మిత్ర నూలు సబ్సిడీ చేనేత రుణాలు మాఫీ చేనేత వస్త్రాలు సొసైటీలో నిల్వ ఉన్న సరుకును ఖరీదు చేయకుండా చేనేత రంగాన్ని గుర్తించకుండా అవలంబిస్తున్నందుకు ప్రభుత్వంపై కార్మికులు నిరసన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సమస్యల్ని గుర్తించి ప్రభుత్వము చేనేత కార్మికులను ఆదుకోవాలని పథకాలు అన్నిటిని కొనసాగించాలని కోరుకుంటున్నాం.ఇట్టి ధర్నాలు అఖిలపక్ష నాయకులు చేనేత కార్మికులు చేనేత సంఘం నాయకులు మాస్టర్ వ్యూవర్స్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సమాఖ్య లీడర్ల సేవలను గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలి

### జీహెచ్ఎంసీ యుసిడీ ప్రాజెక్టు డైరెక్టర్ సౌజన్య, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిపత్రం అందజేస్తున్న సమాఖ్య లీడర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ కమ్యూనిటీ అర్బన్ డెవలప్మెంట్ (యుసిడి) ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య, జీహెచ్ఎంసీ కమిషనర్ అపూర్వ చౌహాన్ లు సమైక్య లీడర్లకు గౌరవ వేతనం అందజేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు.కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ గురువారం మహిళా సమాఖ్య లీడర్లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత 25సం.గా సమాఖ్య ప్రెసిడెంట్లుగా పని చేస్తూ అటు జీహెచ్ఎంసీ ఇటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న సమాఖ్య లీడర్లను గుర్తించి వారికి గౌరవ వేతనం జీహెచ్ఎంసీ నుండి ఇవ్వాలని జోనల్ కమిషనర్ ను కోరారు. సమాఖ్య లీడర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో గణిత, సంతోషి, అనంత లక్ష్మీ, మధులత, చంద్రకళ, శోభ రాణి, సునంద, దేవి, రోజా, స్వరూప, అనిత, శ్రీదేవి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు....

## ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జీవాలకు టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో జైతాపూర్ గ్రామంలోని వెటర్నరీ హాస్పిటల్ లో బుధవారం సుమారు 40 మేకలకు టీకాలు,మందులు పంపిణీ చేశారు.. వర్షాకాలంలో మేకలు, గొర్రెలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీకాలు వేసి మందుల పంపిణీ చేశామని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, లైన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, సెక్రెటరీ రాకేష్ వర్మ, ట్రెజరర్ గంగారెడ్డి , జిఎంటి కోఆర్డినేటర్ సూర్యనారాయణ,డిసి రాధ, లయన్స్ పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## నేటి సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి లోక్ షాహీర్ అన్నాబాహు సాఠే

### మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వర్ రావు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేటి రోజుల్లో సామాజిక ఉద్యమాలకు షాహీర్ అన్నా బహు సాటి మార్గదర్శకులుగా నిలిచారని మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వరరావు అన్నారు.నేడు భారత దేశంలో జరుగుతున్న సామాజిక న్యాయం సమానత్వం కోసం సాగుతున్న ఉద్యమాలకు బహుజన శ్రామిక ప్రజల మార్గదర్శి, భారత ఉమ్మడి కార్మికోద్యమ నిర్మాతల్లో ఒకరైన అన్నాభావు సాఠే ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్నభావు సాఠే జయంతిని పురస్కరించుకొని చంద్రశేఖర్ కాలనీ బైపాస్ రోడ్డులో అన్నభావు సాఠే సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ భూమి పూజ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భక్తవత్సలం, టీఆర్ ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎనగందుల మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహారాష్ట్రలో జన్మించిన అన్నావు సాఠే తన జీవిత కాలంలో బహుజన శ్రామిక ప్రజల శ్రమ దోపిడి వ్యతిరేకంగా, కుల దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు. భారత దేశంలో చరిత్రకారులు ఎంతో గొప్ప మేధో సంపత్తి గలిగిన బహుజన ఉద్యమ నిర్మాత లోక్ షాహీర్ అన్నావు సాఠే చరిత్రను కేవలం మరాఠీ భాషలో తప్ప తెలుగు భాషల్లోకి అనువాదం చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అన్ని భారతీయ భాషల్లోకి, మహారాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకులు తెడ్డు గంగారాం, అన్నభావు సాఠే సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్ గాయక్వాడ్, నగర నాయకులు శంకర్ మేనత్కర్, సాయి కాంబ్లే, కేశావ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి, మూగ పాఠశాల సందర్శించిన బిషప్ డాక్టర్. కే రూబెన్ మార్క్

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

మెదక్ అధ్యక్ష మండలం సిఎస్ఐ ఆర్మూర్ చెవిటి,మూగ పాఠశాలను మెదక్ అధ్యక్ష మండలం ఇన్చార్జి బిషప్ రైట్.రేవ్ ప్రొఫెసరు డాక్టర్ కె.రూబెన్ మార్క్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చూసి విద్య వైద్య రంగాల్లో చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంస్థలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో గత కొన్ని సంవత్సరాలు నుండి స్వయంగా తనంతట తాను జీవన ఉపాధి నిమిత్తమై ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయులను బిషప్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపినారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయి క్రీడా రంగాల్లో సాంస్కృతిక రంగంలో వారి ప్రతిభను చూసి సంతోషించారు. ఇది దేవుడు ఇచ్చిన వరమని కావున ప్రతి విద్యార్థికి భవిష్యత్తులో నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల వద్ద నుంచి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం బట్టి చాలా సంతోషించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అధ్యక్ష మండల వైస్ చైర్మన్ రేవ్. విన్సన్ మినిస్టియల్ సెక్రటరీ రేవ్. జయనంద్. ఆర్మూర్ సిఎస్ఐ స్థానిక పాస్టర్. డాక్టర్. మన్నె శ్రీనివాస్.సిఎస్ఐచర్చ్ సంఘాల స్థానిక పాస్టర్లు కమిటీ సభ్యులు పాఠశాల మేనేజర్ సువర్ణ కిరిట. ప్రిన్సిపాల్ శాంతమూర్తి. ఎస్తేరు పాల్గొన్నారు.

## పశువుల రోడ్లపైకి రాకుండా చూసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పశువుల యజమానులు తమ యొక్క పశువులు (ఆవులు,గేదెలు) పట్టణంలో యధేచ్ఛగా వదిలివేయకుండా,ఇంట్లోనే కట్టివేయాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పశువులను రోడ్లపై వదిలి వేయడం వలన, అవి విచ్చల విడిగా పట్టణ పురవీధులలో,ప్రధాన రహదారులలో సంచరించడంతో పాదచారులు, వాహనదారులు ప్రమాదాలు జరిగి,గాయాల పాలు అవడం, ప్రాణాపాయం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు ప్రజల నుండి వచ్చిన అనేక విజ్ఞాపులు వచ్చాయన్నారు.ఈ ప్రకటన వెలువడిన 48 గంటలలోపు పశువుల యజమానులు తమ తమ పశువులను తమ ఇంటి ఆవరణలో ఉంచుకోవాల్సిందిగా సూచించారు. లేని పక్షంలో వాటిని గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పశువులను రోడ్లమీద కట్టి కట్టివేసినట్లయితే తదుపరి మున్సిపాలిటీ తీసుకునే చర్యలకు పశువుల యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

## తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని స్థాపించండి

### ఎంపీ అర్వింద్ తో కలిసి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు

### విన్నవించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని తెలంగాణలో స్థాపించాలని, కేంద్ర జౌళి, టెక్స్టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ తో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విన్నవించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో భేటీ అయి చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ఇక్కత్ డిజైన్లకు ప్రసిద్ధి అని, మార్కెట్లో అసలు ఇక్కత్ చీరలు రూ.8వేల ధర ఉంటుందని, కానీ ప్రింటెడ్ ఇక్కత్ చీరలు కేవలం 300 రూపాయలకే లభించడంతో చేనేత కార్మికుల జీవనోపాధి మీద తీవ్ర ప్రభావం పడుతుందని, మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి నేతన్నలకు భరోసా కల్పించడానికి ప్రింటెడ్ చీరల ఉత్పత్తి, విక్రయాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్టి విధించినప్పటి నుంచి నేతన్నలు అదనపు ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతున్నారని కాబట్టి చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని తొలగించాలని ఆమె కోరారు. అదేవిధంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఇక్కత్ కళకు, గద్వాల్ చీరలకు, వరంగల్ దుర్రీలను ఉత్పత్తి చేసే అసాధారణ కళ తెలంగాణ నేతన్నల సొంతమని, కాబట్టి తెలంగాణలో పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అనంతరం బోగ శ్రావణి పోచంపల్లి శాలువాతో మంత్రికి సన్మానించగా, ఆయన ఆసక్తిగా గమనిస్తూ, తెలంగాణ వచ్చినప్పుడు తప్పకుండా పోచంపల్లిని సందర్శిస్తానని, అదేవిధంగా విన్నపాల మీద తగు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ నేతన్నల తరపు నుంచి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### నర్సరీ, జెడ్పి హైస్కూల్, పీ.హెచ్.సీల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో గల నర్సరీని కలెక్టర్ గురువారం పరిశీలించారు. అదేవిధంగా స్థానికంగా గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మోస్రాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ లో చేపట్టిన పనులను పరిశీలించి, ఆయా తరగతుల విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, డిజిటల్ తరగతుల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో నాణ్యమైన బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా, వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ 7, 8, 9 తరగతులకు వెళ్లి, విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. పాఠశాలలో ఇప్పటికే పూర్తయిన పనులకు ఎం. బీ రికార్డు చేసి నివేదికలు పంపాలని, తుది దశలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా గోవూర్ లోని నర్సరీని క్షేత్రస్థాయిలో సందర్శించిన సందర్భంగా వివిధ రకాల మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. విత్తనాలు ఎక్కడి నుంచి సేకరించారు, మొలకెత్తిన మొక్కల శాతం ఎంత, ఇప్పటివరకు ఎన్ని మొక్కలు పంపిణీ చేశారు, ఎన్ని మొక్కలు నాటారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీని ఆనుకుని ఉన్న అటవీ భూమి ఎకరం విస్తీర్ణంలో జామ, సీతాఫల్, బొప్పాయి వంటి పండ్ల మొక్కలను నాటి కోతులు, ఇతర అటవీ జంతువుల కోసం ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడాన్ని గమనించిన కలెక్టర్ స్థానిక అధికారులను అభినందించారు. ఇదే తరహాలో మండలంలోని ఇతర గ్రామ పంచాయతీల పరిధిలో కూడా అవకాశం ఉన్న చోట విరివిగా మొక్కలు నాటి ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. వనమహోత్సవం లక్ష్యాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. నర్సరీలలో మొలకెత్తని విత్తనాల స్థానంలో ఇతర మొక్కలు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. మూస్రా పీహెచ్సీ సందర్శన..అనంతరం మోస్రా పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్,స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు స్థల పరిశీలన.

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని 117 రైల్వే గేటు పై ఫ్లై ఓవర్ నిర్మించడంతో బోనకల్ స్టేషన్ లో నివసిస్తున్న ప్రజలతోపాటు ఇటువైపు ఉన్న గ్రామాల ప్రజలు అవతల వైపు ఉన్న ప్రభుత్వ వైద్యశాల, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, పలు ప్రభుత్వ కార్యాలయాలకు, ఖమ్మం బస్సు కొరకు వెళ్ళుటకు 18 గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గత కొన్ని రోజుల క్రితం బోనకల్ రైల్వే స్టేషన్ కు తనిఖీల నిమిత్తం వచ్చిన డిఆర్ఎమ్ వారికి బోనకల్ మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో కు రైల్వే అండర్ బ్రిడ్జి కొరకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. దీనిపై స్పందించిన డిఆర్ఎం సంబంధిత అధికారులకు అండర్ బ్రిడ్జి నిర్మాణం పై ప్రతిపాదనలు పంపించవలసిందిగా ఆదేశించగా గురువారం మధిర ఐఓడబ్ల్యు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించడం జరిగింది.

## భాజపా నాయకులు ,ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మాదిగ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కావాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి ఈరోజు భారత సుప్రీం ధర్మాసనం ఏబిసిడి వర్గీకరనను అమలు చేయాలని తీర్పునివ్వడం జరిగినది.అందుకు అభినందనలు తెలియజేస్తూ 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ విజయం సాధించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భాజపా నాయకులు కలసి చింతకాని పురవీధులలో ఊరేగింపు చేస్తూ సంబరాలు నిర్వహించటం జరిగినది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భాజపా నాయకులు మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ కు పూర్తిగా మద్దతు పలికి రిజర్వేషన్ అమలు కావటానికి సహ సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కి 30 సంవత్సరాలపాటు రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణకి ఈ 30 సంవత్సరాల పాటు వారి అడుగుజాడల్లో నడిచి పోరాటం చేసినటువంటి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి ఈ ఉద్యమానికి సహకరించినటువంటి అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రిజర్వేషన్ల అమలు జరగడం కోసం ప్రత్యేకంగా కృషిచేసి శ్రద్ధ వహించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఉద్యమ యోధులు మందకృష్ణ కి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తో పాటు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి, నాయకులు అనగాని రామారావు, కోరికపల్లి శ్రీను, గోదా మంగయ్య, ఉమ్మినేని లక్ష్మయ్య, హరి, హేమంత్, బక్క సత్యమూర్తి,నాగచారి , యంఆర్పీయస్, యంయస్పీ నాయకులు పగిడిపల్లి రవీంద్ర, కట్టా వేంకటేశ్వర్లు, చిర్రా ఉపేంద్ర, వేల్పుల హరిక్రిష్ణ, చాట్ల రాజేష్, కొమ్ము జాన్ రాజ్ వేల్పుల నాగుల్ మీరా, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-08-2024


# సుదీర్ఘ సమరానికి తెర..!

వర్గీకరణకు సుప్రీం ఆమోదం

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

మాక్లూర్ అంబేద్కర్ సెంటర్లో విజయోత్సవ ఉత్సవాలు

కృష్ణ మాదిగ ఫ్లెక్సీ కి పాలభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వర్గీకరణ అంశంలో సాగిన సుదీర్ఘ పోరాటం ఎట్టకేలకు ఫలించింది. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాల పాటు సాగిన వీరోచిత పోరాటం, జైలు జీవితాలు, అసువులు బాసిన కార్యకర్తలు, కుటుంబాల విచ్ఛిన్నంతో కూడిన ఉదంతాలెన్నో, తెలుగు రాష్ట్రాల్లో స్పష్టం, మాదిగ జాతి సంక్షేమ దృష్ట్యా సాగిన సమరం, యావత్ దేశాన్ని ఓ ఊపు ఊపింది. సుప్రీం తీర్పుతో తెలుగు రాష్ట్రాల్లో ని మాదిగ శ్రేణులు తీర్పును హర్షిస్తూ.. ఎక్కడికి అక్కడ ఉత్సవాలు జరుపుకున్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు సుప్రీం తీర్పును స్వాగతించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఏబిసిడి వర్గీకరణ దిశగా రిజర్వేషన్ అమలుకు శ్రీకారం చుడతామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. సుప్రీం తీర్పును హర్షిస్తూ. మాక్లూర్ మండలం కేంద్రంలో మాదిగ నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎంఆర్ పిఎస్ సినియర్ నాయకులు సరికెల పొశెట్టి మాదిగ మాట్లాడుతూ, మహానేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సుదీర్ఘకాలం సాగిన వర్గీకరణ ఉద్యమ ఫలితంగానే, సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించడం చారిత్రాత్మకమన్నారు. ఈ తీర్పు ఎస్సీ లోని 59 కులాలకు ఎంతో ఉపయోగం అన్నారు. రిజర్వేషన్ అమల్లో అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణకు సానుకూలంగా వ్యవహరించి, ఏబిసిడి సాధనలో ముందుండి, సాధించడం శుభపరిణామం అన్నారు. హైదరాబాదులో జరిగిన వర్గీకరణ సభలోఎన్ని అడ్డంకులెదురైనా, లక్షలాది సాక్షిగా 100% అమలుచేస్తామని ప్రకటించిన ఫలితమే నేటి వర్గీకరణ ఫలితమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండలం సినియర్ నాయకులు దర్గాల సాయిలు, బరకుంట పొశెట్టి, బాద్గుణ సాయిలు, కొత్త పెద్ద గంగాధర్, సురేష్, రవి,కంటం రమేష్,(చికలి )సరికెల శంకర్, చిక్కెల నర్సయ్య,నవీన్, గంగన్న పాలొగొన్నారు

## మాదినేని భారతమ్మ మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

నివాళులర్పించిన తమ్మినేని,నున్నా.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాతృమూర్తి మాదినేని భారతమ్మ (80 సం.లు) ఖమ్మంలో మరణించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు ఆమె మృతదేహాన్ని గురువారం సందర్శించి నివాళులర్పించారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ తల్లి మాదినేని భారతమ్మ అకాల మరణం పట్ల సిపియం జిల్లా కమిటీ సంతాపం కుటుంబానికి సానుభూతి తెలిపింది. లిభారతమ్మ వామపక్ష కుటుంబాల నుండి వచ్చారని, అభ్యుదయ భావాలు కలిగిన ఆమె, పిల్లలను కూడా వామపక్ష భావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటి సభ్యుడుగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, సిహెచ్.కోటేశ్వరరావు, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్, ఎస్.కె.బషీరుద్దీన్, కుటుంబరావు, వర్మ, ఎస్.కె.వి.ఎ.మీరా, సత్తెనపల్లి శ్రీను, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పి.సంగయ్య,తదితర నాయకులు నివాళులర్పించారు.

## మంద కృష్ణ మాదిగ కృషి ఫలితమే ఎస్సీ వర్గీకరణ

- వర్గీకరణ కోసం 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలు నిర్వహించాం

- జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు సుప్రీం ధర్మాసనం ఆమోదం తెలపడం పట్ల గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపలమడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... 30 ఏళ్ల పాటు ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటాలు నిర్వహించడం ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. మందకృష్ణ మాదిగ కేవలం ఎస్సీల కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆనాడు రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఈనాడు వర్గీకరణ సాధించిన మందా కృష్ణ మాదిగ ఇద్దరు మాకు సమానమేనని. ఎస్సీ వర్గీకరణ కోసం ఆయన జీవితాన్నే పణంగా పెట్టి సాధించుకోవడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎంతోమంది మాదిగలు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ఈ సందర్భంగా వారందరికీ శిరస్సు వంచి జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారపోగు మధు, నాయకులు చాపలమడుగు రామరాజు, చాపలమడుగు లక్ష్మణరావు, కోంద్రు కుమార్, చాపలమడుగు మనోహర్, కోంద్రు రవి, చాపలమడుగు రాములు, జుజ్జునూరు శేషగిరి, కాకాటి నరేష్, కుక్కుముడి వీరబాబు, గద్దల విజయ్, చాపలమడుగు ప్రసాదు, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు బోగీ కృష్ణయ్య, మరకాల రవీందర్ రెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు గడ్డం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో మాదిగల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే నేడు ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చాయని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న ఆధ్వర్యంలో తరలివచ్చి డప్పు సప్పులతో ఊరేగింపు నిర్వహించి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా చేస్తున్న పోరాట ఫలితంగానే మందకృష్ణ నాయకత్వంలో నేడు తాము ఫలితాలను అనుభవించబోతున్నామని అన్నారు. మందకృష్ణ మాదిగ త్యాగం పోరాట ఫలితంగానే యావత్ మాదిగ జాతి మొత్తం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ ఉద్యమంలో ఎన్నో ఏళ్లుగా ఎందరో మాదిగ బిడ్డలు పాల్గొనగా కొందరు అమరులైనారని వారన్నారు. వీరందరూ త్యాగ ఫలితమే నేడు సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా తీర్పునిచ్చిందని ఆయన అన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధనలో జరిగిన ఉద్యమంలో తాము ఎన్నో కేసుల పాలైనామని అయినా తాము వెనుకడుగు వేయకుండా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉద్యమాల్లో పాల్గొన్నమని ఆయన అన్నారు. ఈ మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, కందుకూరు లక్ష్మయ్య ,పేరాల వీరేష్ కందుకూరి అంబేద్కర్, కందుకూరి బాబు , పత్తెపురం యాదగిరి, సామాజిక ఉద్యమనాయకులు కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, తన్నీరు రాంప్రభూ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ,డిప్యూటీ సీఎం మహిళలకు క్షమాపణ చెప్పాలి

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

నిండు శాసనసభలో మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచినట్లు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మహిళా ఎమ్మెల్యేలతో పాటు మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నాడు తిరుమలగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాగారం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సంకేపల్లి రఘునందన్ రెడ్డి నాగారం మాజీ ఎంపీపీ కురం మని వెంకన్న మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ నాడు లేనివిధంగా ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రజాస్వామ్యం లో మహిళలను గౌరవించే శాసనసభలో తోటి మహిళా సభ్యులను కించపరిచి వారిని అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏనాడు కూడా చట్టసభలలో మహిళలతో పాటు ఎవరికీ బంగం కలిగే విధంగా వ్య వరించలేదని వారన్నారు. మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు ప్రజాపాలన పేరుతో బూటక వాగ్దానాలతో అధికార0లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. రైతాంగానికి నేటి వరకు శ్రీరాంసాగర్ జలాలను అందించడం లేదని అలాగే రైతులకు బోనస్ తోపాటు మద్దతు ధర లేదని రుణమాఫీలో కూడా రైతులు అన్యాయం జరుగుతుందని అన్నారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని అంబయ్య గౌడ్ యానాల రాంరెడ్డి, బాలమల్లు కందుకూరి బాబు ,ఫతేపురం త్రిశూల్ మోడేపు వీరన్న సురేందర్ ఎండి శకిల్ ,శ్రీనివాస్ పనికెర యాదగిరి అడ్డబొట్టు చారి తదితరులు పాల్గొన్నారు దిష్టిబొమ్మను అడ్డుకున్న పోలీసులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు లోభాగంగా గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దగ్గర చేయడాన్ని నాగారం సిఐ రఘువీర్ రెడ్డి ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కు స్వల్ప తోపులాట జరిగింది.

## పదవీ విరమణ జీవితంలో చివరి అంకం కాదు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రభుత్వ ఉద్యోగి పదవీవిరమణ,బదిలీలు అనేవి ఉద్యోగికి జీవితంలో చివరి మజిలీకాదని మండల వైద్యాధికారి డాక్టర్ ఎం డి అల్తాఫ్ పేర్కొన్నారు. పందిల్లా పల్లి లో ఏ ఎన్ ఎం గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కాళంగి ఋతుకుమారి కి పి హీచ్ సి లో బుధవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగికి తన సర్వీసు మొత్తంలో మూడు ప్రధాన ఘట్టాలు ఉంటాయాన్ని ఒకటి ఉద్యోగంలో చేరడం, రెండు పదోన్నతి, మూడు పదవీవిరమణ ఇవన్నీ సహజమని పేర్కొంటూ అవే చివరివి కావున్నారు.అలాగే ఒక ప్రదేశం నుండి మరోప్రాంతానికి బదిలీలు జరగటం కూడా అంతే సహజమన్నారు. అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన సూపర్ వైజర్ జయపాల్ విజయకుమార్, రత్నకుమారి, నాగమణి, సావిత్రి స్టాఫ్ నర్స్ సౌజన్య తో పాటు మొత్తం 12 మంది ఉద్యోగులను సాలువాలు, మేమేంటోలతో సన్మానించారు. అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సి హెచ్ ఒ వీరేందర్, సూపర్ వైజర్ కృష్ణారావు, రెచల్ రాణి స్టాఫ్ నర్స్అరుణ పల్లెదవాఖానా డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్, సైదులు, ఉదయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఠానాకలాన్ లో యువతి అదృశ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామానికి చెందిన గోవురు నందిని అనే యువతి కనబడడం లేదంటూ గోవురు పోశెట్టి గురువారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఠానాకలాన్ గ్రామానికి చెందిన16 సంవత్సరాల గోవురు నందిని గత నెల 30నుండి కనబడడం లేదని తండ్రి పోశెట్టి పిర్యాదు చేశారన్నారు. గత నెల 30న నిజామాబాద్ కాలేజ్ కి వెళ్తునన్ని చెప్పి తిరిగి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదని బంధువుల ఇండ్లలో విచారణ చేపట్టినా ఫలితం లేదని యువతి తండ్రి గోవురు పోశెట్టి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

## అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోసకల్

ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని అంగన్వాడి- 4 కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసీ డిపిఓ వీరభద్రమ్మ మాట్లాడుతూ గర్భిణీలకు తల్లులకు భర్తలకు అత్తలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది. 0 నుండి 5 సంవత్సరం ల లోపు చిన్నపిల్లలకు బరువు చూసి తక్కువ బరువు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగినది. అంగన్వాడీ టీచర్ శివ నాగేంద్ర మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి స్కూల్ టీచర్ పద్మలత అంగన్వాడి ఆయా పార్వతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పుని స్వాగతించిన మాజీ ఎంపీ బీబీ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద



ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎంపీ బీబీ పాటిల్ . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ కొచ్చినప్పుడు మందకృష్ణ మాదిగకు భరోసా కల్పిస్తూ, అనేక సంవత్సరాల పోరాట ఫలితం తొందర్లోనే చూస్తారని హామీ ఇచ్చి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు తోడ్పాటు అందించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మాజీ ఎంపీ బీబీ పటేల్ ధన్యవాదాలు తెలిపారు.ఈ రోజు సుప్రీం కోర్టు లో ఆరు మంది ప్రధాన న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.ఈ తీర్పు పట్ల జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ జాతి సోదరులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నానని అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది అన్నారు. ఈ 30 ఏళ్ల ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతోమంది మాదిగ జాతి బిడ్డలు తమ ప్రాణాలు కోల్పోయారు అని, ఎంతో మంది అక్రమ కేసులు, పోలీసుల నిర్బంధాలకు తట్టుకొని ఎన్నో పోరాటాలు చేశారన్నారు ఈ పోరాటాలు, అమరుల త్యాగ ఫలమే ఈ విజయం అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన శ్రీ మంద కృష్ణ మాదిగ ,మాదిగ సమాజంకు , ఉప కులాలకు,ఎం ఆర్ పి ఎస్ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-08-2024


# 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' విజయవంతానికి పకడ్బందీ కార్యాచరణ

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వీ.సీ ముగిసిన అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల వారీగా ప్రతి జీ.పీ పరిధిలో, మున్సిపల్ పట్టణాలలో ఆయా వార్డుల వారీగా నిర్దేశిత కార్యక్రమాలను చేపట్టేలా స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి రోజువారీగా నివేదికలు సమర్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వారందరు స్వచ్ఛదనం - పచ్చదనంలో పాలుపంచుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాల నిర్వహణ కోసం గ్రామాల వారీగా ప్రత్యేక కమిటీలను నియమిస్తామని, మండల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తున్న జిల్లా స్థాయి

అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఈ నెల 5న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టాలని, పచ్చదనం, పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఆవశ్యకత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేలా అన్ని గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు.

అవకాశం ఉన్న చోట వాల్ రైటింగ్ చేయించాలని కలెక్టర్ సూచించారు. శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టి రోడ్లు శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చే కార్యక్రమాలు చేపట్టాలని, ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్ జరిపించడం, జనావాసాల మధ్య నీరు నిలువకుండా చూడడం, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, బస్టాప్ లు వంటి ప్రదేశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు జరిపించాలని ఆదేశించారు. ముఖ్యంగా దోమల నియంత్రణ చర్యలు చేపడుతూ, ఓపెన్ ప్లాట్ లలో వర్షపు నీరు, మురుగు జలాలు నిలువ ఉండకుండా వాటర్ హార్వెస్టింగ్ అయ్యేలా వివిధ నిర్మాణాలు చేయించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు

సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అన్ని నివాస ప్రాంతాలకు చెత్తను సేకరించే వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకుని, వాహనాలకు జీ.పీ.ఎస్ ట్రాకింగ్ సిస్టం ద్వారా పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, వార్డులలో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేసేలా చూడాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతీ చోట పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులను, క్రీడా ప్రాంగణాలు, పార్కులను సందర్శించి, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానాలలో కొత్తగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ చక్రవర్తుల తరుణ్ కుమార్, డీఈఓ దుర్గాప్రసాద్, డీఐఈఓ రవికుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి ఎస్సైగా వి.సురేష్ బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణ నూతన ఎస్సైగా వి. సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను నార్కట్‌పల్లి నుండి తిరుమలగిరికి బదిలిపై వచ్చారు. తిరుమలగిరిలో పనిచేసిన సత్యనారాయణ గౌడ్ సూర్యాపేట విఆర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన వి సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అలాగే ప్రజలు ప్రజా ప్రతినిధులు యువకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉరుకునే సమస్య లేదని వారికి చట్టపరమైన శిక్ష తప్పదని హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణ పైన సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : బీపీ నాయక్

### జనాభా దమాషా ప్రకారం అందరికీ సమాన న్యాయం, కాంగ్రెస్ తోనే సాధ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఎస్సీ వర్గీకరణ పైన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూ కాంగ్రెస్ నేత బీపీ నాయక్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తమ అభిప్రాయాన్ని మీడియాకు తెలియజేస్తూ గతంలో పలుమార్లు ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే కేంద్ర మంత్రులకు కొన్ని నివేదికలను అందజేశామని గుర్తు చేశారు. వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని, సమాజంలో అందరికీ సామాజిక న్యాయం జరిగేలా తీర్పురావడం హర్షణీయమని అన్నారు. జనాభా దమాషా ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత సిద్ధాంతంతో ప్రతి వర్గానికి న్యాయం చేయడం కాంగ్రెస్ విధానమని, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్క ద్వయం ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళలను కించపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాగించలేదు

### అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను కించపరచడం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలకు తగదు

### అసెంబ్లీ సాక్షిగా బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలి

### సూర్యాపేటలో నిరసన వ్యక్తం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన టిఆర్ఎస్ మహిళ నాయకురాళ్ళు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు బేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కించపరచడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ప్రతిష్టను కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా వెనుక ఉన్న మహిళలే నీ వెనకాల ఉన్నారు వారిని నమ్మితే జూబ్లీహిల్స్ బస్టాండ్ లో అడుకోవాలని అనడం సరికాదన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని అవమానపరచడంతో తెలంగాణ మహిళ లోకం పై ముఖ్యమంత్రి కి ఉన్న వివక్షత బయటపడిందన్నారు. మహిళలకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మహిళలపై విచక్షణ రహితంగా వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. పదేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ అసెంబ్లీలో ఏ ఒక్క మహిళా నాయకురాలి పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీనే తెలంగాణ బలిదేవత అన్న చరిత్ర రేవంత్ రెడ్డిది అన్నారు. మహిళలను కించపరచడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై మహిళల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళ కౌన్సిలర్లు ఆకుల కవిత లవకుశ, నిమ్మల స్రవంతి శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు మాణిక్యము, అంజమ్మ,సల్మా, కరుణ శ్రీ, మల్లేశ్వరి, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, మహిళ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ ,ఎమ్మెల్యే ,పోచారం శ్రీనివాస్ రెడ్డి విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు నిన్న రాత్రి పోచారం నివాసానికి విందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి .ముఖ్యమంత్రి తో పాటుగా విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జీ దీపాదాస్ మున్షి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ముఖ్య నాయకులు.ముఖ్యమంత్రి కి, అతిథులకు స్వాగతం పలికిన పోచారం శ్రీనివాసరెడ్డి , మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , కుటుంబ సభ్యులు. ఈసందర్భంగా ఆసియా చెస్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో రెండు గోల్డ్ మెడల్స్ సాదించిన పోచారం మనుమడు, భాస్కర్ రెడ్డి కుమారుడు పోచారం రుషాంక్ రెడ్డి ని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జీ దీపాదాస్ మున్షి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ ముఖ్య నాయకులు, పోచారం కుటుంబ సభ్యులు, తదితరులు ,పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేసిన మాదిగ జాతి బిడ్డలు

టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద

మందకృష్ణ మాదిగ ఒక్క ఓని ధైర్యంతో క్రుంగక,అవమానాలు భరించి,గత 35 సంవత్సరాల పోరాట ఫలితంగా సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుమతించడంతో,బిచ్కుంద మండల కేంద్రంలో మాదిగ జాతి బిడ్డలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మందకృష్ణ మాదిగ ఫోటోలకు పాలాభిషేకం చేశారు.డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద విజయోత్సవాలను జరుపుకున్నారు. విద్యా,ఉద్యోగ అవకాశాల్లో లాభం చేకూరుతుందని, హనుమాన్లు, తుకారాం అన్నారు. మందకృష్ణ మాదిగకు మాదిగ జాతి సదా రుణపడి ఉంటుందని, ఆయన త్యాగ ఫలితంగానే మేము ఫలాలని అందుకుంటున్నామని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శాఖాపూర్ తుకారం,కే.గంగారాం,గోనె యాదయ్య, హనుమాన్లు, అంజయ్య, సురేష్, హనుమాన్లు, ఎంఆర్పిఎస్ భూమయ్య, లాలు, మైత్రి రాములు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కలిసిన పెద్ద మల్లారెడ్డి సొసైటీ సీఈవో

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావును కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడుతూ.ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చిన తాను ఉన్నానంటూ తక్షణమే పరిష్కరిస్తున్నారని తెలిపారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. పెద్ద మల్లారెడ్డి గ్రామ సచివాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు కోడూరు సాయ గౌడ్, శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి , సిబ్బంది ఉన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి

### బిఆర్ఎస్ నాయకుల నిరసన

### - ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం

### - ఎంపీడీవో కి వినతిపత్రం

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ పనులు వెంటనే చేపట్టాలని గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో బి అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించకపోవడంతో విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు వెంటనే నిర్వహించాలన్నారు. అలాగే బ్లీచింగ్ పౌడర్, చల్లి, దోమల మందు స్ప్రే, చేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ జీతాలు, సర్పంచులకు పెండింగ్ బిల్లులు, వెంటనే చెల్లించాలని, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఎంపీడీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, గుంపెన సొసైటీ డైరెక్టర్ కారం నరసింహారావు,మేడా మోహన్ రావు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ చాపలమడుగు రామరాజు, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నరుకుల్ల వాసు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మల్లెం వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాద్ షా, గ్రామ శాఖ అధ్యక్షులు సానిక మల్లేష్, జానకీ రాములు, కాక లక్ష్మయ్య, కొలిపాక అభి, గద్దల విజయ్, ఎలమందల లక్ష్మణ్, పద్దం నాగరాజు, మడకం నాగరాజు, కనితి పుల్లయ్య, దండగుల పుల్లారావు, పసుపులేటి ముత్తయ్య, అశోక్, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో బి ఆర్ఎస్ నాయకుల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర శాసనసభలో టిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ మేరకు బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేస్తుంటే, పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి, స్టేషన్కు తరలించారు. అనంతరం సొంత పూజి కతుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బి ఆర్ఎస్ నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-08-2024


## ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకుల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తా లొ ఎమ్మార్పీఎస్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఎస్సీ,ఎస్టి వర్గీకరణ పై తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో 30 ఏళ్ల పోరాటం నేటికి సాకారమైందని నాయకులు అన్నారు.వర్గీకరణ సాధించడం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.మాదిగల చిరకాల పోరాటానికి ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగళ్ల బాలరాజ్, బాబు జగ్జీవన్ రామ్ జిల్లా అధ్యక్షులు ఎర్రవట్టి పోశిరాం, ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి నాయకులు మావురం శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## గవర్నర్ పదవీ బాధ్యతల ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర గవర్నర్ గా పదవి బాధ్యతలు చేపట్టనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకార మహోత్సవంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తో కలిసి ప్రమాణ స్వీకారకార్యక్రమానికిహాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన కామాంధులను అరెస్టు చేసిన వనస్థలిపురం పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కామంతో కళ్ళు మూసుకుపోయి నమ్మి వచ్చిన స్నేహితురాలిపై అత్యాచారానికి పాల్పడిన కామాంధులను వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తో కలసి మాట్లాడుతూ హయత్ నగర్ బస్సు డిపో సమీపంలో నివసిస్తున్న ఎడ్ల గౌతం రెడ్డికి గచ్చిబౌలిలోని అమెజాన్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం రావడంతో వనస్థలిపురం ఓంకార్ నగర్ లో నివసిస్తున్న బాల్య స్నేహితురాలు (24) అయిన యువతి ఈ సంతోష సమయంలో తనకు పార్టీ ఇవ్వాలంటూ కోరింది. అందుకు సరే అన్న ఎడ్ల గౌతంరెడ్డి సదరు యువతిని గత నెల జూలై 30న బొమ్మరిల్లు బార్ అండ్ రెస్టారెంట్ కు యువతిని తీసుకొని వెళ్లి వోడ్కా షాట్లను బాధితురాలికి బలవంతంగా అందించాడు.దీంతో యువతి సృహ కోల్పోవడంతో ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పథకం వేసిన నిందితునికి అతనిలో దాగి ఉన్న కామాంధుడు మేల్కొన్నాడు. వెంటనే 309 రూమ్ లో యువతిపై గౌతంరెడ్డి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం హయత్ నగర్ మైత్రి విలాస్ లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తన స్నేహితుడు మునగాల శివాజీ రెడ్డికి ఫోన్ చేసి హోటల్ కు పిలిపించాడు. అతడు కూడా యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంతలో బాధితురాలు స్పృహలోకి రావడంతో జరిగిన విషయాన్ని తెలుసుకొని గట్టిగా కేకలు వేయడంతో నిందితులిద్దరూ అక్కడి నుండి పరారయ్యారు.ఆ తర్వాత బాధితురాలు తన స్నేహితుడు నిరంజన్ కు ఫోన్ చేసి వారి స్నేహితులకు సమాచారం అందించింది. అనంతరం బాధితురాలి స్నేహితులు సదరు యువతిని ఎల్బీనగర్ లోని ఆరెంజ్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రికి చేరుకున్న బాధితురాలు సోదరుడు వివరాలు అడిగి తెలుసుకుని వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితురాలు ఎస్సీ వర్గానికి చెందిన యువతి కావడంతో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ఈ కేసు పై దర్యాప్తు చేపట్టడం జరిగింది.అత్యాచార ఘటన జరిగిన 18 గంటల్లోనే ఎడ్ల గౌతంరెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన వనస్థలిపురం పోలీసులు, మరో నిందితుడు మునగాల శివాజీ రెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట వద్ద అదుపులోకి తీసుకున్నామని నిందితులు ఇద్దరిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ఆధ్వర్యంలో యువతిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను అరెస్టు చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చేనేత సమస్యలపై పుట్టపాకలో మహా పోరాట దీక్ష శిభిరం

చేనేత సమస్యలపై పుట్టపాక లో మహా పోరాట దీక్ష శిభిరం

చేనేత కార్మికులను ఆదుకోవాలని గ్రామ వీధులలో ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం

పుట్టపాక చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకలో చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు, పద్మశాలీలు చేనేత కార్మికుల మహా పోరాట ర్యాలీ తీస్తూ ధర్నా చేపట్టారు. చేనేత కార్మికులు పెద్ద ఎత్తున గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్లోగన్స్ చేస్తూ ప్లకార్డులు, ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ రోడ్డుపై బైటయించి రాస్తారోకో చేశారు. చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒక్కరోజు దీక్ష శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ దీక్ష శిభిరంలో జాతీయ అవార్డు గ్రహీత ఆనందం నాగరాజు, నారాయణపురం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్ నేత, కర్నాటి శ్రీనివాసులు,గూడెల్లి బాలరాజు, రావిరాల శ్రీనివాస్, వర్కాల వెంకటేశం, పాల్గొన్నారు.దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం జరిగింది. ప్రింటెడ్ చీరలను అరికట్టాలని పలు డిమాండ్ల తో కూడిన అంశాలను ప్రస్తావించారు . చేనేత వ్యక్తిగత రుణాలను రెండు లక్షల వరకు మాఫీ చేయాలనీ, చేనేత భీమా ఆరోగ్య కార్డులను అందించాలని , నేతన్న చేయూత థ్రిఫ్ట్ ఫండ్ కొనసాగింపు , యాభై ఏళ్ళు నిండిన చేనేత కార్మికుల భార్య, భర్తలకు పెన్షన్ అమలు చేయాలని ,నలబై శాతం నూలు సబ్సిడీ నేరుగా కార్మికుని ఖాతాలో జమ చేయాలనీ,నిల్వ ఉన్న సరకును వెంటనే కొనుగోలు చేసి , చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరడం జరిగింది.జి ఐ ఉన్న డిజైన్ లను ప్రింటింగ్ చీరలను తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు ప్రభుత్వం చేనేత చీరెలను పంపిణీ చేయాలని కోరారు. చేనేత రంగానికి రూ.పదివేల కోట్లు కేటాయించాలన్నారు. తమ పోరాటం దీంతో ఆగదని ప్రభుత్వం స్పందించకుంటే మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజం భద్రయ్య, నెలికంటి శ్రీశైలం, కర్నాటి శ్రీనివాసు, బండమీది కిరణ్, శంకరు, మహేష్, గంజి సునీల్ ,వివిధ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించి దీక్ష లో పాల్గొనడం జరిగింది.

## దోమల నివారణకు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి.. పిఓ ఇంద్రసేన

నీటిలో పెరిగే దోమలను పిల్లదశలోనే నిర్మూలించాలి... పిఓ ఇంద్రసేన

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్పల్లి యూసిడి సర్కిల్ పిఓ ఇంద్రసేన తెలిపారు. కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి దోమల నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దోమకాటు ద్వారా వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయని,నీటిలో పెరిగే దోమలను పిల్లదశలోనే నిర్మూలించాలని వివరించారు. నీటినిలువలు, పాడైపోయిన డ్రమ్ములు, సిమెంటు తొట్టెలు, కుండీలు, కూలర్లు, పూలకుండల్లో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధ్యక్షులు చంద్ర రెడ్డి,సి ఓ సుజాత,ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు పద్మావతి, శోభారాణి, రేణుక, ఆర్పీలు, పాల్గొన్నారు...

## సుప్రీం కోర్టు తీర్పుపై 124 ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఎస్సి, ఎస్టీ నాయకుల సంబరాలు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మాదిగల చిరకాల కోరిక ఎస్సీ, ఎస్టీ ఏ.బి.సి.డి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేస్తామని ప్రకటించిన శుభసంధర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎస్.సి., ఎస్.టీ సంఘాల నాయకులు ఎల్లమ్మ బండ పీజేఆర్ నగర్ లో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బ్యాండు బాజాలతో నృత్యాలు చేస్తూ.. టపాకాయలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.సి., ఎస్.టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు తెలియజేశారు. గత 30 సంవత్సరాలుగా ఉద్యమపోరాటం చేసిన పలు సంఘాల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టీ సంఘాల నాయకులు పిఎల్ ప్రసాద్, నిక్నార్,బుల్లెట్ రవి, కొత్తదొడ్డి జాన్, సి.మల్లేష్, పాలడుగు జానయ్య, గుడ్ల శ్రీనివాస్, జగదీష్, కర్నాటక రాజు, సురేష్, మహేష్, గిరి, ఆదర్శ్, సాయి, ప్రసాద్, చంద్రయ్య, చెన్నయ్య, సిద్దయ్య, సామ్యూల్, కృష్ణ, ఇంత్యాజ్, సుధాకర్, స్టీవెన్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

గత కొద్దీ రోజుల క్రితం బిజెపి సీనియర్ కార్యకర్త నూతి సైదులు తల్లి నూతి సత్తమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నా వంతుగా సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వంగరి రఘు, బద్దం నరేష్,మారసాని సాయి రాపర్తి నవనీత్,బొంగు మధు పాలకుర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునీయడం హర్షనియం

హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఎస్సీ ఎస్టీ వర్గీకరణలో రిజర్వేషన్లను అమలు చేసేటటువంటి బాధ్యతని రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను సమర్థిస్తున్నామని ఈ తీర్పుని ప్రజాతీర్పుగా గౌరవిస్తూ వర్షం వ్యక్తం చేస్తున్నావని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఈ తీర్పు గురించి మాట్లాడుతూ భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఏడు సభ్యులతో ఏర్పాటైన ధర్మాసనం 6:1 నిష్పత్తితో ఎస్సీ ఎస్టీ వర్గీకరణలో రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలను దారి చేస్తూ తీర్పుని వెలువడించడమనేది చాలా హర్షించదగ్గ విషయం యొక్క అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించి బడుగు బలహీన వర్గ ప్రజలైన ఎస్సీ ఎస్టీ వర్గీకరణను అంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలు చేయాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

# గీతన్నల చైతన్య యాత్ర ను జయప్రదం చేయండి

చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యమ గాని వెంకన్న, గౌని వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో కార్యక్రమంలో భాగంగా అగష్టు 2 న బొల్లగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18న జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర జిల్లా వ్యాపితంగా నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న గీత కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో కార్యక్రమంలో భాగంగా సభలు, సమావేశాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడం వెంకటేశ్వర్లు, బబ్బూరి ఉప్పలయ్య, గునిగంటి మోహన్, పానుగంటి వీరస్వామి, వీరస్వామి, మొగుళ్ళ యాకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-08-2024


## కూకట్ పల్లి పిఎస్ పరిధిలో

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ లో రువారం సుమారు 10- 30 గంటల ప్రాంతంలో మూసాపేట్‌లోని మైసమ్మ చెరువు సమీపంలోని పొదల్లో సుమారు 30-35 సంవత్సరాల వయస్సు గల ఒక కుళ్లిపోయిన గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైంది.మృతుడి కుడి చేతి ముంజేయిపై "బి " అక్షరంతో పచ్చబొట్టు ఉంది. మరణించిన వ్యక్తి కార్గో ప్యాంట్ హాఫ్ స్లీవ్స్ కాలర్ టీ - షర్ట్ ధరించి ఉన్నాడు. క్రైమ్ నెం. కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో క్రైమ్ నెం. 948/2024,యూ /ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ కేసు దర్యాప్తు లో ఉంది. దయచేసి గత నెలలో మీ సంబంధిత పీఎస్ పరిమితుల్లో మ్యాన్ మిస్సింగ్ కేసులు, ఏవైనా ఆధారాలు ఉంటే,దయచేసి కూకట్‌పల్లి పీఎస్ - 8712663145, 9490617123 ని సంప్రదించండి....

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నాం

**చిరుమర్తి రాజు, మాదిగ యూత్ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు.**

**దళితులందరకీ ఇది పండుగ రోజు. ఇంటింటా సంబురాలు జరుపుకునే రోజు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు, చిరుమర్తి రాజు, మాదిగ యూత్ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నాం. గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయ మూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా.50ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించింది. ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించింది. ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కింది. దశాబ్దాల కల నెరవేరింది. దళితులందరకీ ఇది పండుగ రోజు. ఇంటింటా సంబురాలు జరుపుకునే రోజు...

# ఇల్లందలో మహిళా సంఘాల పనితీరు అద్భుతం

- మహిళలు లక్షాధికారులుగా ఎదిగారు
- ఇక్కడి ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం
- అందరికీ ఆదర్శం ఇల్లంద మహిళలు
- గ్రామ ప్రజలు, ఉద్యోగులు అందించిన సహకారం మరువలేము
- సెంట్రల్ సెక్రటేరియట్ అధికార బృందం సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిశీలించి, అధ్యయనం చేయుటకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఇల్లందకు వచ్చిన సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం నాలుగవ రోజు మహిళా సంఘాల సభ్యులతో భేటీ అయ్యారు. మహిళా సంఘాల పనితీరు విధి విధానాలను పుస్తక నిర్వహణ, ఆదాయం-వ్యయాలను అడిగి తెలుసుకుని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు ఆసరా పెన్షన్స్, వ్యక్తిగత బీమా సౌకర్యం, వడ్డీ రాయితీ (విఎల్ఆర్), పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ మొదలగు రాయితీ రుణాల వినియోగం సాధించిన ప్రగతిని గురించి, సుదీర్ఘంగా చర్చించి అధ్యయనం చేశారు. అంతేకాకుండా సంఘం, వివో ద్వారా పేద మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ....ఇల్లంద మహిళలు వ్యక్తిగతంగా లక్ష నుండి 10 లక్షల వరకు ప్రభుత్వ రాహితీ రుణాలను వినియోగించుకొని లక్ష అధికారులుగా ఎదగడం అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు విలేజ్ మ్యాప్ ను చిత్రీకరించారు. అంతేకాకుండా మధ్యాహ్నము ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ సందర్శించి, వారు అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు, ఉద్యోగులు అందించిన సహకారం మరువలేమని సెంట్రల్ సెక్రటేరియట్ అధికార బృందం సభ్యులు నీరజ్ కుమార్, శుభకర్, దీపక్, సునీల్ కుమార్, అమిత్ శర్మ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి భవాని, ఎపిఎం వేణు, సుధాకర్, సీసీ గోలి కొమురయ్య, టిఏ రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ వివోల ప్రతినిధులు భాను, స్వప్న, నజీమా, హర్షవర్ధని, మోడెం కవిత, వివోఏలు శోభ, రమ్య, స్రవంతి, రమ, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా ప్రముఖ సభకు హనుమాన్ల ఝాన్సీరెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-పాలకుర్తి:

జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీరెడ్డి అమెరికాలోనీ ప్రముఖ సభకు వెళ్తున్న శుభ సందర్భంగా గురువారం పిఎసిఎస్ చైర్మన్ తొర్రూర్, వరంగల్ డిసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్ల తిరుపతిరెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ఆమెకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ఆఫ్ వార్త-చౌటుప్పల్:

రాష్ట్రాల వారీగా ఎస్సీల వర్గీకరణ అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలో ఎంఆర్ పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, సామాజిక ఉద్యమ నాయకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి, అనంతరం ఆనందంగా టపాకాయలు పేల్చారు. అలాగే విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ.....గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని, ఇలాంటి వ్యక్తి మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతికే ఒక గొప్ప వరమని అన్నారు. వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, బోయ దేవేందర్, ఊదరి వెంకటేష్ మహాజన్, ఉదిరి నరసింహ, సుక్క అర్జున్, బక్క శ్రీనాథ్, చింతల సాయిలు, ఉదరి నరసింహ, ఆరుట్ల లింగస్వామి, దొనకొండ కృష్ణ, ఉదరి శ్రీనివాస్, ఉదిరి నరసింహ, ఎర్ర శంకర్, బద్రి బాలరాజు, బద్రి గాలయ్య, ఉదరి ఉపేందర్, ఊదరి శ్రీకాంత్, బోదుల గణేష్, ఎర్ర పెంటయ్య, గ్యార సుధాకర్, ఆరుట్ల యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డిఆర్డిఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిపిఎం భవాని అన్నారు. గురువారం మండలంలోని ఇల్లంద పద్మశాలి ఫంక్షన్ హాల్ లో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. మహిళలు ఇంటి ఆవరణములో, పరిసర ప్రాంతాల్లో నీటి గుంటలలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు బోర్లించాలని సూచించారు. లేనిచో నిలువ నీటిలో దోమల సంతతి పెరిగి, వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో వ్యాధుల బారిన పడి తీవ్ర నష్టాలను చవిచూడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎంలు వీర్ల వేణు, సుధాకర్, సీసీ గోలి కొమురయ్య, వివో అధ్యక్ష, కార్యదర్శులు ఎండి నజీమా, స్వప్న, ఎండి జహీరాబాను, మోడెం సుమలత, కవిత, హర్షవర్ధిని, మాధవి, రాధిక, మమత, వివోఏలు తక్కలపల్లి శోభ, ఆకుల స్రవంతి, రమ్య, కత్తి స్రవంతి, రమ, సుమారు 150 మంది మహిళలు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రెవెన్యూ అధికారులు

టైమ్స్ఆఫ్ వార్త-పటాన్చెరువు

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ తహసిల్దార్ కార్యాలయం లో ధరణి ఆపరేటర్ చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్ రూ.30,000 వేలు లంచం తీసుకుంటూ గురు వారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే...బండ్లగూడకు చెందిన వెంకటేశం యాదవ్ వారసత్వం ఫార్వర్డ్ కోసం వారిని సంప్రదించగా రూ.30,000 వేలను లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు వెంకటేశం ఏసీబీ అధికారులను సంప్రదించగా, అరుణ్ కు లంచం డబ్బులను ఇచ్చాడు. వెంటనే ఏసిబి అధికారులు అరుణ్ కు చెందిన టీఎస్ 15 ఎఫ్ బీ 5102 నెంబర్ గల బెలనో కార్ నుండీ లంచం తీసుకున్న రూపాయల మొత్తంను రికవరీ చేసి, రసాయన పరీక్షలు చేయగా పాజిటివ్ అని తెలిసింది. అనంతరం అధికారులు అరుణ్, సంతోష్ లను అరెస్ట్ చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఖమ్మం జిల్లా కలెక్టర్, ఆదేశముల మేరకు, ప్రజా సమస్యల పై ధరఖాస్తు లు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమం ఇక నుండి ప్రతీ సోమవారము బోనకల్ తాసిల్దార్ కార్యాలయములో నిర్వహించినట్లు తాసిల్దార్ పున్నంచందర్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10. 30 గంటల నుండి మధ్యాహ్నం 1. 00 గంట వరకు కార్యాలయములో నిర్వహిం చనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే అవకాశం కలుగుతుందని, పరిష్కారం చేయుటకు సమయం పట్టే వాటిపై పిర్యాదుదారులకు తక్షణమే సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వీకరించిన ఫిర్యాదులను సాయంత్రం 6.00 గంటల లోపు ఆన్ లైన్ చేయబడుతుంది, ఫిర్యాదును పరిష్కరించడానికి వారం రోజుల సమయం పడుతుంది అన్నారు, ఈ ప్రజావాణి కార్యక్రమములో అన్ని కార్యాలయముల అధికారులు, హాజరవుతారు, అలాగే అన్ని రకాల సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చును.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**ప్రతి తలి తమ బిడ్డకు తల్లి పాలు అందించేలా అధికారులు అవగాహన పరచాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక పాటశాల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించేందుకు అంగన్ వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమం ప్రాముఖ్యతపై ప్రజలకు తెలియజేయాలని, అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని, శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాదులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వారి ఆరోగ్యం పై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ రాజ్ వారు, విద్యాశాఖ వారు, అదే విధంగా మున్సిపల్ పరిధిలో మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఉన్నతాధికారుల సలహా, సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందని తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించేందుకు జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, ఐ.సి.డి.ఎస్ అధికారులు,అంగన్ వాడీ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల అదనపు ఎంపీడీవోగా వెంకట సుబ్రమణ్య శాస్త్రి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండలం పరిషత్ అదనపు అభివృద్ధి అధికారిగా(ఎంపిడిఓ )మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ)గా పనిచేస్తున్న వి వెంకటసుబ్రమణ్య శాస్త్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లకావత్ రాజు తన యొక్క పదవి విరమణ దృష్ట్యా తాను వ్యక్తీ గత సెలవులపై వెళ్లడంతో ఎంపీఓ వి సుబ్రహ్మణ్య శాస్త్రిని మండల అదనపు పూర్తి స్థాయి ఎంపీడీవో గా కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పలు రాజకీయ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-08-2024



# 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్ఛదనం నిర్వహణ

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం, పచ్ఛదనం**

**ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ఏర్పాటు**

**ఇక పై ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛదనం పచ్ఛదనం రోజుగా నిర్వహణ**

**వన మహోత్సవం క్రింద మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలి**

**స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

ఆగస్టు 5 నుంచి 9 వరకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారి శుధ్యం, గ్రీనరీ ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం –పచ్ఛదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం –పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయ డం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని, మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని, గ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి ఆశా వర్కర్, గ్రామ సంఘంలోని 3 ఆఫీస్ బేరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది , వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్/కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సీఎస్ తెలిపారు. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్ర స్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమల య్యేలా కృషి చేయాలన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్ర మం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు పర్యవే క్షించాలన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం – పచ్ఛదనం దినంగా నిర్వహిం చడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్ఛదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్.పి. సి.ఈ.ఓ నర్మద, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, అడిషనల్ డి.ఆర్.డి.ఎ శాంతికుమారి, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ ఎం. సైదు, పంచాయతీ అధికారి హరి ప్రసాద్,అగ్రికల్చర్ అధికారి కె.అభిమన్యుడు, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న, ఎక్సైజ్ అధికారి కిరణ్, ఇండస్ట్రీస్ అధికారి సత్యనారాయణ, బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ అధికారి శ్రీనివాస్, మహబూబాబాద్, తొర్రూరు,మరిపెడ,డోర్నకల్ మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్ఛదనం

**కార్యక్రమమాము ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహణ**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమరి**

**స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఆగస్టు 5 నుంచి 9 వరకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్ఛదన ం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీ ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం –పచ్ఛదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం –పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తు లో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం – పచ్ఛదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని మాట్లాడారు .అన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, తెలియజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నరూ.

## ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్న

**ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రుసేగం భూమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని స్పష్టంచేసిన నేపథ్యంలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు అంబారన్ని అంటాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రుసేగం భూమయ్య మాట్లాడుతూ ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో చాలా మంది అసువులు బాశారని.. వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బ తీసేందుకు ఎన్నో కుట్రలు చేశారని అవేదన వ్యక్తం చేశారు. కానీ మొక్కవోని ధైర్యంతో ఏమాత్రం సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాదించామన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలబడిన వారందరికీ ఈ విజయం అంకితమని ఆయన అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు.30ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న ఎమ్మార్పీఎస్ ప్రకటించినది అన్నారు అధర్మం తాతాక్కలిమైనా.. చివరకు ధర్మమే గెలుస్తుందని ఆనాడే ఎమ్మార్పీఎస్ చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దండోరా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య నాయకులు షేకాపూర్ తుకారం, నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ రావు పెద్ద కొడాప్ గాల్ మండల అధ్యక్షులు సర్వగల రావింధర్ గంగారాం కాలోల గంగారం, గోనె యాదయ్య, మేత్రి హనుమాన్లు, గోనె సురేష్ ,మేత్రి రాములు, కాలోల్ల తుకారం, బోడికే హనుమం త్తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పర్యటనలో గవర్నర్ తమిళసైకి

**బిఆర్ఎస్ ప్రభుత్వం చూపించిన వైఖరిని ఏమంటారో..?**

- ప్రోటోకాల్ పాటించకుండా ఉండటం మహిళలను అగౌరించడం కాదా..?
- అసెంబ్లీ సమావేశాలను బిఆర్ఎస్ నాయకులు పక్కదారి పట్టిస్తున్నారు...
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు మహిళల పక్షపాతి...
- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జరుగుతున్న చర్చను కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మహిళలను గౌరవించడం లేదని అనడం సమంజసం కాదని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవం కోసం మహిళకు ఉచిత బస్ ప్రయాణం, గృహాజ్యోతి ద్వారా మహిళలకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500లు ఇవ్వడం, మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించడం, ఇందిరా శక్తి అని టిఫిన్ సెంటర్లు ప్రారంభించడం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తూ మహిళలను అభివృద్ధి పథంలో నడిపించాలని, ఆత్మ గౌరవంతో బ్రతకాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నాడని అన్నారు. అలాంటి రేవంత్ పై అసత్య ప్రచారాలు చేస్తూ, మహిళలకు కించపరిచాడు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని ఇందిరా శక్తి ద్వారా మీ సేవ కేంద్రాలను మహిళలకు కేటాయించి జీవనోపాధి కల్పించాలని చూస్తున్న సీఎంని అనడం విడ్డూరం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ సమావేశాల్లో, బడ్జెట్ సమావేశాల్లో సీఎంపై ఎలాంటి చిన్న తప్పులకు అవకాశం ఇవ్వకుండా చాలా స్పష్టంగా బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అన్ని వర్గాలకు, రైతు రుణమాఫీ చేసి రైతుల సంబరాల్లో పాలు పంచుకుని, రైతన్నకు అండగా నిలబడ్డాడని తెలిపారు. ప్రజల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్న కర్తి, ప్రతిష్టలు పతాక స్థాయికి చేరగా ఓర్చుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని అసత్య ప్రచారాలు చేస్తూ, దిష్టి బొమ్మలు దగ్ధం చేయాలని చూస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో హెూంమంత్రిగా పని చేసిన సబిత ఇంద్రారెడ్డి తన స్వార్థం కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలో చేరిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసిందని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా సబిత ఉన్నప్పుడు కెసిఆర్ సిగ్గు లేదా అని అసెంబ్లీ సాక్షిగా అన్నప్పుడు ఎటు వెళ్ళారు మీరంతా అని ప్రశ్నించారు. తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ ములుగు జిల్లాకు వచ్చినపుడు కనీసం ప్రోటోకాల్ కూడా పాటించకుండా అంకారపూరితంగా వ్యవహరించింది టిఆర్ఎస్ పార్టీ కాదా అని అన్నారు. చేసిన బి.ఆర్.ఎస్. పార్టీ అని అన్నారు. అలాంటి వారు మహిళల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. మహిళలను గౌరవించడం టిఆర్ఎస్ నాయకులను నేర్చుకొమ్మని హితవు పలికారు.

## మార్కండేయ ఆలయ అభివృద్ధికి విరాళం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జానకంపేట్ గ్రామంలోని పురాతన మార్కండేయ (మఠం) ఆలయ అభివృద్ధికి పలువురు పద్మశాలి సంఘ రాష్ట్ర నాయకులు విరాళాలు అందజేశారు.ఈ సందర్భంగా పద్మాశాలి సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గుజ్జరాజేశ్వరి,యనగంటి రాజమౌళి,మేరా సాయిలు, స్వర్గం మల్లేశ్ ,సాయని అనంతం, జయరాజ్, గెంటేలా శ్యామ్ మాజీ ఎంపీటీసీ భాసర్,తదితరులు ఆలయ సందర్శన కొరకు వచ్చి గుడి పునర్నిర్మాణ పనులు పరిశీలించారు.పురాతన మార్కండేయ విశిష్టత తెలుసుకొని ఆదిలాబాద్ కు చెందిన యనగంటి రాజమౌళి రూ. 51,000లను, గుజ్జరాజేశ్వరి రూ. 21,000 విరాళంను పద్మశాలీ సంఘ సబ్యుల సమక్షంలో గుడి నిర్మాణ కమిటీకి అందజేశారు.ఆలయ పునర్నిర్మాణనికి విరాళాలు అందజేసిన దాతలకి పద్మశాలి సంఘం తరపున సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో పద్మశాలిసంఘం అధ్యక్షుడు చిలుక నర్సయ్య, కులపెద్దలు చిలుక నారాయణ, బిల్లా పెద్దసాయిలు, గూడురు బాబు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాలశెట్టి రాజు, బింగి ప్రసాద్,గుమ్మడి లక్ష్మణ్,పారిపల్లి మల్లేశ్, గుడిపూజారి బింగి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు దక్కుతుంది...!

**అంగన్వాడి సూపర్వైజర్ కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

ప్రతి ఉద్యోగి వారు చేసిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ కవిత అన్నారు. గురువారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ –1(అయా) అంగన్వాడి సహాయకార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న నాగెల్లి భద్రమ్మ పదవి విరమణ పొందిన నేపథ్యంలో అంగన్వాడి టీచర్లు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అంద జేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉత్తమ సేవలందించే గుణం ప్రతి ఉద్యోగి లో ఉండాలని గర్భిణీలకు, చిన్నారులకు భద్రమ్మ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తిండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, లలిత, జ్యోతి, కలమ్మ, విజయ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆరాధ్య దైవంగా మందకృష్ణ మాదిగ

(మొదటి పేజీ తరువాయి)..

షెడ్యూల్ కులాల కుల గణన తోనే కులాల వారీగా వర్గీకరించి ఎవరి కోటాను వారికి కేటాయించాల్సిందిగా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతమైంది,నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కన్వీనర్లను నియమించి ఉద్యమ కార్యచరణను మందకృష్ణ మాదిగ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. వీరి వచ్చేవానికి అన్ని రాజకీయ పార్టీలు పరిస్థితులలో మద్దతు పలకాల్సిన పరిస్థితులను ఎంఆర్‌పిఎస్ ఉద్యమం కల్పించింది. ఈ ఉద్యమానికి అప్పట్లో మానవ హక్కుల ఉద్యమకారుడు కే బాలగోపాల్ కూడా మద్దతు పలికిన విషయం తెలిసిందే. అంచలంచెలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అందుకుంటున్న దశలో మాల మహానాడు ఉద్యమకారుడు పివి రావు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాలకులస్తులు కోస్తాంధ్ర, ఎక్కువ ఉండటం, అదేవిధంగా రాయలసీమ తెలంగాణ ప్రాంతాలలో మాదిగలు ఎక్కువ మెజార్టీ ఉండటంతో ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ డిమాండ్కు అనుకూలంగా రామచంద్ర కమిషన్ తన నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ప్రభుత్వం జారీ చేసిన జీవోను వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేశారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న దళిత ఓటు బ్యాంకును విభజించడంలో చంద్రబాబు నాయుడు పనిన వ్యూహం ఫలించిందని అప్పట్లో రాజకీయ విశ్లేషకులు తెలిపిన విషయం తెలిసిందే. పోతుల విగ్నేశ్వర రావు దళిత సామాజిక ఉద్యమకారుడు వర్గీకరణకు వ్యతిరేకంగా దళిత మాల మహానాడు ను స్థాపించి ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాలలు మాదిగల మధ్య ఐక్యతను ఏర్పాటు చేసేందుకు, రాజకీయ నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం సృష్టించిన ఆందోళన, ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం సుదీర్ఘంగా పోరాడుతూ చరిత్రలోనే అతిపెద్ద ఉద్యమంగా మారిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని, అన్ని వర్గాల ప్రజలు వర్గ విభేదాలను పక్కనపెట్టి తమ జాతి సాధికారత కోసం పోరాటాలకు చేతులు కలపాలని చేసిన విజ్ఞప్తి తెలిసిందే. అయితే దేశ సుప్రీం కోర్టులో గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం వేసిన కేసు ఎట్టకేలకు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రాత్మక తీర్పును ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రాల లో దళిత వర్గాలు వారికి మద్దతుగా అఖిలపక్ష నాయకులు బండ సంచారాలు కాల్చి విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన ఏం ఆర్ పి ఎస్ ఉద్యమ స్ఫూర్తిని గుర్తించిన సుప్రీంకోర్టు వెల్లవరించిన తీర్పు హర్షనీయమని, చారిత్రాత్మకమని, ఈ తీర్పు కారణంగా తెలంగాణలోని మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు, ఆంధ్రలోని మాదిగలకు ఏడు శాతం రిజర్వేషన్లు దక్కబోతున్నాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులైన డి రామకృష్ణ సీనియర్ అడ్వకేట్ నగరం అంజయ్య, బట్టు రామచంద్రయ్య, బర్రె జాంగిర్, సిలివేరు రమేష్, పడిగల ప్రదీప్, సుభాష్, అఖిలపక్ష నాయకులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, దాకూరి ప్రకాష్, భారతీయ జనతా పార్టీ నాయకులు మేడి కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## 150 కోట్లతో స్కిల్ వర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)..

స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్సిటీలో అడ్మిషన్ వస్తే జాబ్ గ్యారెంటీ అని సీఎం పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీలో శిక్షణ పొందే వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఇప్పటికే రెడ్డి ల్యాబ్, ఎస్‌బీఐ లాంటి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకమైన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు మూడు నెలల్లో చేపడతామని సీఎం చెప్పారు. ఓఆర్‌ఆర్ పనులు వైఎస్ చేపడితే ఆర్‌ఆర్‌ఆర్ పనులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరగనున్నాయని తెలిపారు.

**అందరి సహకారంతో నిర్మాణం: శ్రీధర్‌బాబు**

అందరి సహకారంతో ముచ్చర్లలో కొత్త నగర నిర్మాణాన్ని పూర్తిచేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. కొత్త ఆలోచనతో కొత్త నగర నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066